ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రూపాయి	పోస్టుద్వారా రూ.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

వర్క్స్ లేవనీ మేనేజర్.

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 12 :: సంచిక 216

విజయవాడ, ఫిబ్రవరి 8, 1972 మంగళవారం

6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

122695

ఇండియాకు యాత్రికుల రద్దీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 — బంగ్లాదేశ్ నుంచి శరణార్థులు విపరీతంగా వలస రావడం మాత్రమేకాక పాకిస్తానతో యుద్ధం కూడా సంభవించి నప్పటికీ 1971 లో భారతదేశం 3,00 000 మంది విదేశ యాత్రికులను ఆకర్షించింది ఈ విషయాన్ని కేంద్ర యాత్రాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్ నేడిక్కడ పార్లమెంట్ సభ్యుల సంప్రతింపుల సంఘ సమావేశంలో తెలియజేశారు. 1973 నాటికి వారి సంఖ్య నాలు లక్షలకు చేరుకోగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

"ఢిల్లీలోని ఎ.ఐ.సి.సి. ఆఫీసు సంస్థా కాంగ్రెసుకే చెందాలి"

జంతర్ మంతర్‌లోని భవనాన్ని వెంటనే శ్రీ సాదిక్ ఆలీ ప్రభృతులకు అప్పగించాలని మేజిస్ట్రేట్ ఉత్తరువు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— రాజధానిలో అవిభక్త కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యాలయం వున్న జంతర్‌మంతర్‌లోని ఏడవ నెంబరు భవనాన్ని తిరిగి సంస్థా కాంగ్రెసుకు అప్పగించాలని నేడు మేజిస్ట్రేట్ కోర్టు ఉత్తరువు జారీచేసింది.

సంస్థా కాంగ్రెసు, అధికార కాంగ్రెసు వాన్ని స్వాధీనం చేసికొనడానికి రెండవ పార్టీలు ఈ భవనం తమకే చెందాలని వివాదం ప్రయత్నించే మరకు అది సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీ తదితరుల పూర్తి ఆధీనంలోనే ఎల్లకాలం వుంటూ వున్నదుగా విరూపించడానికి ఎంతో సాక్ష్యం వున్నట్టు నేను అభిప్రాయపడాను."

అధికార కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు శ్రీ ఎస్. డి. శర్మ, శ్రీ చంద్రజిత్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ఈ వివాదాస్పదమైన ఆస్తిపై ఎన్నడూ తమ స్వాధీనాన్ని కలిగివుండలేదని మేజిస్ట్రేట్ స్పష్టంచేశారు.

మేజిస్ట్రేట్ తన తీర్పులో ఇంకా ఇలా చెప్పారు:

"ఈ కారణాల దృష్ట్యా 1971 నవంబర్ 13వ తేదీన ఈ భవనంనుంచి మొదటి పార్టీని తొలగించే వరకు అది వారి ఆధీనంలో వున్నట్టు నేను భావిస్తున్నాను. తగిన అధికారం గల కోర్టు ఉత్తరువుద్వారా ఈ భవనంనుంచి మొదటి పార్టీని తొలగిస్తే తప్ప దాన్ని తిరిగి స్వాధీనం చేసికొనడానికి వారు అర్హులని నేను అభిప్రాయపడుతున్నాను. అందుచేత ఈ వివాదాస్పదమైన ఆస్తిపై తక్షణ వెంటనే తొలగించాలని నేను ఆదేశిస్తున్నాను."

జంతర్ మంతర్ భవనం వాత కాంగ్రెసుకు అప్పగింత

కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా జంతర్ మంతర్ భవనాన్ని నేటి మధ్యాహ్నం ప్రతిపక్ష కాంగ్రెసుకు స్వాధీనం చేశారు.

'ఒక పెద్ద తప్పును వ. చేశారు' అని పార్టీ అధ్యక్షులు శ్రీ సాదిక్ అలీ పోలీసులు భవనాన్ని తనకు అప్పగించిన సందర్భంలో వ్యాఖ్యానించారు.

'ప్రతిపక్ష పార్టీ అయిన కొత్త కాంగ్రెస్ ఈ ఆస్తిని ఎన్నడూ తమ స్వాధీనంలో వుంచుకొనలేదు' అని పత్రికా విలేకరులతో మేజిస్ట్రేట్ శ్రీ ఎ. జి. కటింగ్ చెప్పారు.

ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై ఇందిర - రహమాన్‌ల ఏకాభిప్రాయం

"నిరుపేదను నే నేమి ఇవ్వగలను?"

కలకత్తా, ఫిబ్రవరి 7— "ప్రియ మిత్రులారా! మీకు ప్రతిపలంగా నేను వస్తురూపేణా ఏ మివ్వగలను? పాకిస్తాన్ కిరాతకులు నా దేశాన్ని సర్వనాశనం చేసి వికారిని చేసివేశారు" అని బంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ తమ దేశ స్వాతంత్ర్య సాధనకు తోడ్పడిన భారత ప్రజలకు కృతజ్ఞత చెబుతూ వివరించారు.

"'నేను మీకు ఏమి ఇవ్వగలను' అని ప్రశ్నించి, ఆయన ఇలా జవాబిచ్చాడు.

"నేను నిరుపేదను, రిక్తహస్తుడను. మీకు ఇవ్వడానికి ప్రేమ తప్ప నా దగ్గర ఏమీ లేదు, అదే మీకు కృతజ్ఞతా పూర్వకంగా సమర్పించుకొంటున్నాను" అని ఆయన అనగానే, లక్షలాది ప్రజలు ఆకాశం మార్మోగేటట్టు కరతాళ ధ్వనులు చేశారు.

ఢాకా సందర్శించ వలసిందిగా శ్రీమతి గాంధికి బంగ్లాదేశ్ ప్రధాని ఆహ్వానం

కలకత్తా, ఫిబ్రవరి 7— ఇండియా - బంగ్లాదేశ్ ప్రధాన మంత్రుల మధ్య నిన్న ప్రారంభమై, ఈ రోజుతో ముగిసిన మొత్తం తొమ్మిది గంటల చర్చలలోను ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై ఉభయుల మధ్య స్థూలమైన ఏకాభిప్రాయం వ్యక్తమైందని నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఈ రోజు చర్చలు రెండు గంటలకు పైగా జరిగాయి.

ఈ తర్కలలో ఆసియాలోను ముఖ్యంగా భారత ఉపఖండంలో శాశ్వత శాంతిసాధన సమస్య కూడా ప్రస్తావనకు వచ్చింది.

ఇండియా, బంగ్లాదేశ్‌లలో మతతత్వ కర్మాలన విషయంలో పరస్పరం సహకరించుకునే విషయమై కూడా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ ముజిబ్ రహమాన్ మధ్య అవగాహన ఏర్పరిచింది.

బంగ్లా విముక్తికల్ల మతతత్వానికి దాపు దెబ్బ తగిలినప్పటికీ, ఆ తాత్వం ఉనికి పోలేదని, దానిని ఎదుర్కొనవలసి వున్నదని ఉభయ నాయకులు అంగీకరించారు.

బంగ్లా మినహా మిగతా సమస్యలపై ఇండియా—పాక్ చర్చలకు సమ్మతి

బంగ్లాదేశ్ సమస్య మినహా ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య సమస్యలపై పాకిస్తాన్‌తో చర్చలకు సిద్ధమేనని ప్రధాని ఇందిరా గాంధి నేడు తిరిగి న్యూఢిల్లీ వెళుతూ పత్రికల వారితో అన్నారు.

బంగ్లాదేశ్ గురించి ఏదైనా మాట్లాడాలని పాకిస్తాన్ కోరుకుంటే, ఆ విషయం బంగ్లాదేశ్ నాయకులతోనే మాట్లాడుకోవాలని ఆమె అన్నారు.

ఈ చర్చలు ఉదయం 10.40 గంటలకు రాష్ట్రపతి భవన్ వద్ద ప్రారంభమైనాయి.

అంతకుముందు మమారు వంద సంస్థలు అనేక వ్యాసాలు, మరెన్నో గ్రంథాలు శ్రీ రహమాన్‌కు బహూకరించాయి. చర్చలు రెండు గంటలపేపు జరిగాయి.

రేపు విడుదల చేయవున్న సంయుక్త ప్రకటనకు ఉభయులు తుదిరూపమిచ్చారు.

ఉభయుల గంటపేపు వేడుగా చర్చలు జరిపిన తరువాత, చర్చలలో కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే, బంగ్లా విదేశాంగ మంత్రి శ్రీ అబూసయీద్ అజాద్ కూడా పాల్గొన్నారు.

కాగా చర్చల ముగింపు సమయంలో ఉభయ దేశాల ప్రతుత్వ అన్నాదికారులు వచ్చి పాల్గొన్నారు.

రు. 11 కోట్ల విలువచేసే జీపులు, ట్రక్కులు ఇందిరచే బహూకరణ

వదకొండు కోట్ల రూపాయల ఖరీదుచేసే 50 జీపులు, 136 అంబ్యులెన్సులు, 800 ట్రక్కులు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి బంగ్లా ప్రధాని శ్రీ రహమాన్‌కు నేడు బహూకరించారు.

ప్రతి ట్రక్కులోను 200 బస్తాల పాలపొడి వుంచి బంగ్లా సహాయక సంస్థ కూడా 33 అంబ్యులెన్సులను బహూకరించింది.

బంగ్లా సహాయక సంస్థ సహాయక కార్యక్రమాల నిర్వహణ కోసం అయిదు లక్షల రూపాయాలను చెక్కు కూడా యిచ్చింది.

శ్రీమతి గాంధికి శ్రీ రహ్మాన్ ఆహ్వానం

ఢాకా సందర్శించవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని బంగ్లా ప్రధాని శ్రీ ముజిబుర్ రహమాన్ అధికారికంగా ఆహ్వానించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

శ్రీమతి గాంధి, ఈ ఆహ్వానం అమోదించినట్లు, సాధ్యమైనంత త్వరలో అవకాశం చూసుకుని బంగ్లా సందర్శించనున్నట్టు తెలిపింది.

పర్యటన తేదీలు నిర్ణయం కాలేదు, కాని వివరాలు త్వరలో రూపొందిస్తారు.

లోకసభ బడ్జెట్ సమావేశం అనంతరం శ్రీమతి గాంధి బంగ్లా సందర్శించవచ్చునని బంగ్లా ప్రతినిధివర్గానికి స్నేహితులైన వారు చెప్పారు.

పాకిస్తాన్‌లో జర్నలిస్టులపై నిర్బంధ విధానం

తమఎడిటర్ అరెస్టును ఖండిస్తూ కరాచి"డాన్" పత్రిక నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— అరెస్టు చేస్తారేమోనన్న భయం లేని జర్నలిస్టు ఒక్కడు కూడా పాకిస్తాన్‌లో లేడని కరాచీ "డాన్" పత్రిక వ్యాఖ్యానించింది.

తమ ప్రధాన సంపాదకులు అల్తాఫ్ గౌహార్ అరెస్టును ఖండిస్తూ ఈ పత్రికలో సంపాదకీయం వ్రాశారు.

తనపై గల ఆరోపణలను గౌహార్‌కు తెలియజేయాలని ఆ పత్రిక ప్రభుత్వాన్ని కోరింది.

మ్యూల్‌లాను విమర్శిస్తూ వ్రాసినందుకు కాక, ప్రభుత్వం పర్మీషనునుంచి తన తొలగింపును విమర్శిస్తూ వ్రాసినందుకే ఆయనను అరెస్టుచేశారని పత్రిక సంపాదకీయంలో పేర్కొన్నారు.

పలీధాన్ ప్రకటన

ప్రెసిడెంట్ భుట్టో పాకిస్తాన్‌కు తన పార్టీ సిద్ధమేనని అయితే మ్యూల్ లా తొలగించకుండా ఇది సాధ్యంకాదని నేషనల్ అవామీ పార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ వలీ ఖాన్ ప్రకటించారు.

పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీతో సహకారానికి తాను పెట్టిన షరతులు ఇప్పటికీ మార్చు లేదని ఆయన చెప్పారు.

ప్రజాస్వామ్య పునరుద్ధరణలో మొదటి తర్వగా జాతీయ, రాష్ట్రీయ అసెంబ్లీలను సమావేశపరచడం ఈ షరతులలో ఒకటి.

తన చైనా పర్యటనపై భుట్టో వ్యాఖ్య

ఇటీవలి తన చైనా పర్యటన ఉభయ దేశాల సంబంధాలలో పరికొత్త మైలురాయి అని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో వర్ణించారు.

ఈ పర్యటన పత్రికాలను ఇచ్చినట్టు చైనా రాయబారి ఇచ్చిన విందులో భుట్టో చెప్పారని పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

భుట్టో యాత్ర విజయవంతమైందని చైనా రాయబారి వర్ణించారు.

కన్వెన్షన్ ముస్లిం లీగ్ వైఖరి

మార్షల్ లా తొలగించే వరకు మా పార్టీ వైఖరి సంస్థల ఎన్నికల పాల్గొనబోదని పత్రిక పాకిస్తాన్ కన్వెన్షన్ ముస్లిం లీగ్ వర్కింగ్ కమిటీ స్పష్టంచేసినట్టు పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

(మిగతా 3 వ పేజీలో)

లోకం తీరు

"ఇదేమిటి డాక్టరుగారూ! మీకు రెండు కాళ్లు వుండాలిగా, నడిచిపోతున్నారేం?"

"ఎలక్షన్ ప్రచారానికి తీసుకు వెళ్ళారు!"

శ్రీ ఇస్మాయిల్ హెచ్చరిక

ఇండిపెండెంట్లుగా నామినేషను వేసిన కాంగ్రెస్ వాదులకు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7— నెల్లూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కొందరు కాంగ్రెస్ వాదులు ఇండిపెండెంట్లుగా నామినేషన్లు దాఖలు చేసినట్టు తనకు సమాచారం అందినట్టు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్ నేడు చెప్పారు.

ఇండిపెండెంట్లుగా నామినేషన్లు వేసిన కాంగ్రెస్ వాదులందరూ తమ నామినేషను ఉపసంహరించుకొని కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయవలసిందిగా వినయంగా విజ్ఞప్తి చేస్తున్నానని శ్రీ ఇస్మాయిల్ ప్రకటన చేశారు.

తమ విజ్ఞప్తిని పాటించకుండా వున్నవారిపై తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వర్ధమానదేశాలలో రవాణా సౌకర్యాలకు 3139 కోట్లు

వచ్చే అయిదేళ్లలో ప్రపంచ బ్యాంకి, దాని అనుబంధసంస్థ ఋణమివ్వనున్న సూచన

న్యూఢిల్లి, ఫిబ్రవరి 7— వర్ధమాన దేశాలలో సుమారు 240 రవాణా ప్రాజెక్టులకు వచ్చే అయిదు సంవత్సరాలలో ప్రపంచం బ్యాంకి, దాని అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సుమారు 3139 కోట్ల రూపాయలు సహాయం చేస్తాయని భావిస్తున్నారు.

దాదాపు ఈమొత్తంలో సగాన్ని రోడ్లకు. నౌకాశ్రయ వంతెనలకు, రైల్వేస్‌కు, ఆకాశ వంతు ఏటి రవాణా సౌకర్యాలకు, మిగిలిన మొత్తం విమానయానం. ఇతర రవాణా సౌకర్యాలకు కేటాయిస్తారు.

బ్యాంకి అయిదు సంవత్సరాల కార్యక్రమంలో ఈ సహాయం చేస్తారు. దీనితో బాటు సాంకేతిక సహాయంకూడా వుంటుంది. ఒక్కొక్క దేశంలో రవాణా సమస్యలను పరిశీలించిన తరువాత ఈ సహాయంచేస్తారు.

1971 ఆర్థిక సంవత్సరం చివరి వరకు ప్రపంచం బ్యాంకి, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ రవాణా సౌకర్యాలకోసం 4496.8 కోట్ల రూపాయలు ఋణంగా ఇచ్చాయి. ఇందులో 3810.6 కోట్ల రూపాయలు బ్యాంకి ఋణాల క్రింద, 686.2 కోట్ల రూపాయలు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అప్పుల క్రింద ఇవ్వడం జరిగింది. వచ్చే అయిదు సంవత్సరాలకు చేసే సహాయం 1967-71 కాలంలో ఇచ్చిన ఋణం కంటే సుమారు 90 శాతానికి పైగా వుంటుంది. 1964-68 మధ్య జరిగిన ఇచ్చిన దానికంటే సుమారు 165 శాతానికి పైగా వుంటుంది.

ఈ విషయం గురించి బ్యాంకి ప్రకటించిన ప్రకారం, వర్ధమాన దేశాలలో రోడ్డు ప్రాజెక్టులలో కార్మికుల, పెట్టుబడి దామాషా ఎక్కువ చేయడానికి గల అవకాశాలను నిర్ణయించడానికి కొత్త పరిశోధన జరుగుతున్నట్టు వెల్లడించారు. స్థానిక పరిస్థితులకు తగినట్లుగా ప్రాజెక్టు నమూనాల ప్రమాణం వుండేటట్లు చూడడానికి మరింత ప్రయత్నం జరుగుతుందనికూడా ఆ పత్రికలో వెల్లడించారు.

వచ్చే అయిదు సంవత్సరాలలో రోడ్డు రవాణా అభివృద్ధి కార్యక్రమంలో ప్రపంచ బ్యాంకి గ్రూపు ఆర్థిక సహాయం చేసినట్టు వస్తే నుంచే ఎన్నిక అవుతున్నారు.

వంటి ప్రాజెక్టులుకూడా వుంటాయి. అయితే వన్నటికి చిన్నరోడ్ల అభివృద్ధికి, జాతీయ రహదారుల నిర్వహణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారు.

ఆవడిలో కార్మికుల సమ్మె విరమణ

మద్రాస్, ఫిబ్రవరి 7— రెండు వారాల సమ్మె అనంతరం నగరంలోని ఆవడి బారీ బాహనాల ఫ్యాక్టరీ కార్మికులు నేడు తిరిగి పనులలో ప్రవేశించారు. తమ కోర్కెల విషయంలో అంగీకారంకుదిరినందువల్ల సమ్మెను విరమించుకున్నట్టు తెలుస్తున్నది.

3469 మంది కార్మికులకుగాను 2076 మంది తిరిగి పనిలో ప్రవేశించడంవల్ల సాధారణ కార్యక్రమాలు యథావిధిగా జరిగిపోతున్నాయని యాజమాన్యం ప్రతినిధి ఒకరు అన్నారు.

అదనపు కార్మికులను తొలగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, 8½ శాతం బోనస్ ఇవ్వాలని, జీతాలు పెంచాలని ఈ ఫ్యాక్టరీ కార్మికులు గత నెల 23వ తేదీనుంచి సమ్మె ప్రారంభించారు.

పూసాద్‌నుంచి శ్రీ వి. పి. నాయక్ నామినేషన్

పూసాద్, ఫిబ్రవరి 7— మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేడు పూసాద్ నియోజకవర్గంనుంచి నామినేషన్ దాఖలు చేశారు.

1952 నుంచి శ్రీ నాయక్ ఈ నియోజక

రాష్ట్రంలో వివిధ పక్షాలచే 400కు పైగా నామినేషన్లు

నరసారెడ్డి, సాగి సూర్యనారాయణరాజు, నారాయణరెడ్డి, రత్నసభాపతి అభ్యర్థిత్వం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, ఫిబ్రవరి 7— ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పోటీ చేయుటకు వివిధ నియోజక వర్గాలలో నాలుగు వందల మందికిపైగా తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్టు ప్రధాన ఎన్నికల కార్యాలయానికి ఈ సాయంత్రంవరకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

నేటితో నామినేషన్ల దాఖలుకుగడువు పూర్తి

నామినేషను దాఖలు చేసుకోవడానికి రేపు ఆఖరిరోజు.

మధ్యాహ్నంవరకు అందిన నామినేషన్ పత్రాలలో ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి, మాజీ మంత్రులు శ్రీయుతులు సాగి సూర్యనారాయణ రాజు, కె. వి. నారాయణరెడ్డి, ప్రతిపక్షంలో మహ్మద్ రఫీ, వి. రత్నసభాపతి మొదలైన వారి పేర్లు వున్నాయి.

ఈ మధ్యాహ్నం నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన వారి పేరు ఈ క్రింది విధంగా వున్నాయి:

గురజాల: కొత్త వెంకటేశ్వరు, కొంగంటి వెంకటేశ్వరు.

గుంటూరులో

గుంటూరు-1, విజయరామానుజం, కోయిలగుండ్ల మల్లయ్య లింగం.

వత్తిపాడు: జాగర్లమూడి కోటేశ్వరరావు

పొన్నూరు: దోగడ్ల సత్యనారాయణ.

కమలాపూర్: పింగళి గోపాలరెడ్డి, కె. వి. నారాయణరెడ్డి.

హుజూరాబాద్: ఒడియ రాజేశ్వరరావు, కొత్త రాజిరెడ్డి.

మధిర: దోదేపూడి వెంకటేశ్వరరావు.

హుజూర్‌నగర్: కేసరి జితేంద్రరెడ్డి.

నిర్మల్: కాశూర్ ముత్యేశ్వరసింగ్.

కరీంనగర్: డి. అంజనేయులు.

ఖమ్మంలో

ఖమ్మం: మహమ్మద్ రజబ్‌అలీ, దొండపాటి వెంకయ్య.

పాల్వంచ: చీకటి లక్ష్మయ్య.

వరంగల్: భూపతి కృష్ణమూర్తి, ఇందుర్తి, వి. లక్ష్మీకాంతారావు.

చిన్నూరు: (షెడ్యూల్డుకులాలు) కొడతి రామయ్య.

జడ్చర్ల: వడ్డమాని శివరామకృష్ణారావు.

వర్గంలోను మ్యాంగేయులు.

నెల్లూరు: మల్లావు అర్జున్, అబ్దుల్ ఖాదర్ మహ్మద్.

కువ్వం: వి. రామస్వామి, పానబాక మునుస్వామి.

నరసాపేట: ఎం. ఎం. రత్నం.

సూర్యాపేట: పిల్ల వెంకటసుబ్బయ్య.

ఒంగోలు: దేవనపల్లి నారప్పరెడ్డి, రావూరి చెంచురామయ్య.

పర్వతపల్లి: మంగళగిరి మాంధాత, ప్రొదుటూరు: కొప్పరపు సుబ్బారావు, పైదుకూరు: చిన్నా మహబూబ్‌సాహెబ్, కొప్పూరు: పెళ్ళకూరు రామచంద్రరెడ్డి; లక్కిరెడ్డిపల్లి: కాడిగొల్ల రామాంజనేయులరెడ్డి, కొత్త రామకృష్ణారెడ్డి

కడప: నరసింహులు.

బోడవరం: సూర్యనారాయణ రెడ్డి

జామి: గొర్రెపోటి బుచ్చిఅప్పారావు.

విశాఖపట్నం-2: నక్కన అప్పారావు, పోతిన పద్మనిరావు.

భీమునిపట్నం: గుజ్జు రామ నాయుడు, దేవీకుమార సోమసుందర్, సూర్యనారాయణ రాజు, పాగి.

భోగాపురం: మహంతి సత్యనారాయణ.

ఎచ్చెర్ల: శ్రీ రామలింగయ్య, గొర్లెల శ్రీ రెడ్డి లచ్చన్న నాయుడు.

ఉపకుర్రు: ముదిలి బాబు పరాంకుశం; పాలవలస బలరామస్వామినాయుడు; పాలవలస లక్ష్మీ విమలాంబ; పాలవలస రుక్మిణమ్మ; పాలవలస కూర్మారావు.

గుంటూరు-2 లో

గుంటూరు-2: చేబ్రోలు హనుమయ్య, నన్నపనేని కోటేశ్వరరావు.

కొత్తూరు (షెడ్యూల్డుతెగ): మీనాక సుబ్బన్న

పెద్దూరి: దూంపల్లి రామన్న పంతులు, కొత్తపాలెం నాయుడు; వగ్గు విశ్వేశ్వరరావు.

అవనిగడ్డ నుంచి

అవనిగడ్డ: మండలి వెంకట కృష్ణారావు

(మిగతా 3 వ పేజీలో)

పోటీకి ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థుల నిరాకరణ

అనారోగ్యంవల్ల కడప నుంచి రహమతుల్లా, కేంద్రకమిటి వైఖరికినిరసనగా మాదన్న నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, ఫిబ్రవరి 7— రాష్ట్ర శాసన సభ. అధికార కాంగ్రెస్ తరపున రాయలసీమలోని రెండు నియోజక వర్గాలనుంచి పోటీ చేయడానికి నిర్ణయించబడిన ఇరువురు కాంగ్రెసు అభ్యర్థులు. పోటీచేయడానికి తమ విముఖతను ప్రదేశ్ కాంగ్రెసు కమిటికి తెలియజేశారు.

కడప నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి నిర్ణయించబడిన శ్రీ రహమతుల్లా ఆరోగ్య కారణాలవల్ల పోటీ చేయడానికి తిరస్కరించగా, తాను కోరిన వోట్ నియోజకవర్గం కేటాయించక కర్నూలు నియోజకవర్గం ఇచ్చినందుకు కడప తెలియజేస్తూ శ్రీ కె. ఇ. మాదన్న టికెట్టును తిరస్కరించారు.

కర్నూలు పట్టణంనుంచి పోటీచేయడం తనకు అసంభవమని శ్రీ మాదన్న తెలియజేశారు.

ఈ రెండు నియోజకవర్గాలలో వారిద్దరికి బదులుగా మరొక ఇద్దరు అభ్యర్థులను నిర్ణయించే విషయం కేంద్ర ఎన్నికల కమిటి వేటర్కాలి నిర్ణయం గైకొంటుంది.

న్యూజిలాండ్ నూతన ప్రధాని జాన్ మార్షల్

వెల్లింగ్టన్, ఫిబ్రవరి 7— కడచిన ఏడాది యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాల దర్శలలో న్యూజిలాండ్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన జాన్ మార్షల్, నేడు న్యూజిలాండ్ ప్రధాన మంత్రి పదవిని స్వీకరించారు.

ఇప్పటివరకు ప్రధానిగా వున్న పరికీడ్ హోలియోక్ పదవినుంచి రిటైర్ అవుతూ రాజీనామా ఇచ్చారు. హోలియోక్ 1960 నుంచి ప్రధానిగా వున్నారు.

కొత్త ప్రధాని మార్షల్ వయస్సు 59 సంవత్సరాలు. 1960 నుంచి ఈయన ఉప ప్రధాని.

1972 ఫిబ్రవరి 8 మంగళవారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర మాఘ బహుళ నవమి
నవమి: పూర్తి విశాఖ: ఉ॥ 10-46
వర్జ్యం: సా॥ 3-09 నుంచి 4-55 వరకు

* * *

1972 ఫిబ్రవరి 9 బుధవారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర మాఘ బహుళ నవమి
నవమి: ఉ॥ 7-40 అనూరాధ: సా॥ 1-08
వర్జ్యం: రా॥ 8-24 నుంచి 10-07 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

తిరిగి ఆయుధాలు

నిక్సన్ ప్రభుత్వం అమిత్ర చర్యలకు, అవివేక విధానాలకు "షాక్" కాలేని స్థితిని మనం చేరుకున్నాము. అందువల్ల నెనెజర్ ఎడ్వర్డ్ కెనెడీ జరిపించిన దర్యాప్తు ద్వారా వెల్లడైన కొత్త సంగతులు మనకు ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు, బాధను అనలే కలిగించడంలేదు.

పాకిస్తాన్‌కు మారణాయుధాల ఎగుమతులను మరి జరగనీయమని అమెరికా ప్రభుత్వ ప్రతినిధులు పదేపదే బహిరంగ ప్రకటనలను చేసిన తర్వాత కూడా వాటి ఎగుమతులను అనుమతించారని ఈ దర్యాప్తు రుజువు చేసిందట. ఇంతేకాక, పాకిస్తాన్ వైమానిక దళాలకు కావలసిన స్పేర్ పార్టులను (అయిదు లక్షల డాలర్లకు పైగా విలువచేసే వాటిని) అమెరికా ప్రభుత్వ విమానాలు 1971 జులైలో స్వయంగా అందజేసినట్లు కూడా ఈ దర్యాప్తు రుజువు చేసిందట

ఇట్టి దర్యాప్తులు మరికొన్ని జరిగితే, ఇట్టి విషయాలు మరిన్ని బయటపడవచ్చు. లొంగుబాటుకు తన సుముఖతను తెలియజేస్తూ, బంగ్లాదేశ్‌లోని పాక్ సేనాని నియాజీ ఢిల్లీలోని అమెరికన్ రాయబారి కార్యాలయం ద్వారా పంపించిన సందేశం ప్రెసిడెంట్ నిక్సన్ ప్రభుత్వ జోక్యం ద్వారా దాదాపు 24 గంటల పాటు తొక్కిపెట్టబడినదట. చిట్టచివరి క్షణంలో కూడా యాహ్యాఖాన్‌కు పతనం తప్పించడానికి ఇంతగా తాపత్రయపడిన ప్రెసిడెంట్ నిక్సన్ ప్రభుత్వం ఎంతకైనా, ఎందుకైనా సిద్ధపడగలదని మనం ఇంతకుముందే పూర్తిగా గ్రహించాము,

యాహ్యాఖాన్ పతనం తర్వాతనైనా ప్రెసిడెంట్ నిక్సన్ ప్రభుత్వానికి వివేకోదయం జరిగినట్లు తోచదు అందువల్లనే పాకిస్తాన్‌కు తిరిగి పెద్దయెత్తున అది ఆయుధాలను సరఫరా చేయబోతున్నట్లు వింటున్నాము.

ఈ అమెరికన్ ఆయుధాలే మొన్న అయూబ్‌ఖాన్ కొంపతీశాయి; ఇవే నిన్న యాహ్యాఖాన్ దుంపతెంచాయి, ఇవే రేపు తిరిగి భుట్టో పుట్టిని నట్టేట ముంచివేస్తాయి.

రైల్వేలలో కులాలు

నాలుగు వర్ణాలను తాను సృష్టించినట్టు భగవద్గీతలో శ్రీకృష్ణుడన్నాడు. ఆయనతో పోటీపడి కాబోలు, బ్రిటిష్‌వారు మన దేశంలో నాలుగు రకాల రైల్వేలను సృష్టించారు. వాటిలో మొదటిది బ్రాడ్‌గేజ్, రెండవది మీటర్‌గేజ్, మూడవది నారోగేజ్, నాల్గవది మౌంటెన్ గేజ్.

ఇన్ని రకాల రైల్వేలు ప్రపంచం మొత్తంలోనే బహుశా మరొక దేశంలో లేవు. మన కుల వ్యవస్థవలె ఈ రైల్వేల వ్యవస్థ కూడా మన కాళ్ళకు బందంవలె వున్నది.

శ్రీకృష్ణుని నాలుగు కులాలు నాలుగుగానే మిగలలేదు; అవి నాలుగు వేలకు పైగా పెరిగిపోయాయి, రైల్వేలు మాత్రం నాలుగుగానే వున్నాయి కాబట్టి, వాటిని రెండింటికి తగ్గించడం మనకు అసాధ్యం కానక్కరలేదు.

మౌంటెన్ గేజ్ ప్రస్తుతం చాలా కొద్దిగానే వున్నది. దీన్ని బ్రాడ్‌గేజ్ క్రింద మార్చడం సాధ్యం కాదు; ఒకవేళ సాధ్యమైనా, అనవసరమైన వ్యయప్రయాసలతో కూడిన మార్పు కాగలదు. పోతే, మీటర్ గేజ్‌ని, నారో గేజ్‌ని ఎత్తివేసి, దేశం మొత్తం మీద బ్రాడ్ గేజ్‌ని ఏర్పాటుచేయాలి. ఈ కార్యక్రమం ఇదివరలోనే కొంతవరకు సాగింది. మిగిలినదానికి 2,000 కోట్ల రూపాయలు పెట్టుబడి ఒకేసారి పెట్టగల తాహతు మనకు లేదు అందువల్ల పది, పదిహేనేళ్ళలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మన రైల్వే బోర్డు ఆలోచిస్తున్నది. ఇదినవ్యమైన ఆలోచన.

ఈ ఆలోచనలో ఒక భాగంగా మరిరెండు మీటర్ గేజ్ రైల్వేలతో పాటు బెంగుళూరు-గుంటకల్లు మీటర్ గేజ్‌ని బ్రాడ్ గేజ్‌గా మార్చడానికి నిర్ణయం జరగడం, ఇందుకు సంబంధించిన కార్యక్రమానికి మొన్న బెంగుళూరులో రైల్వే మంత్రి శ్రీ కె. హనుమంతయ్య ప్రారంభోత్సవం చేయడం మనం ప్రత్యేకించి సంతోషించదగు విషయాలు.

ఈ మార్పు తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మీటర్ గేజ్ ఏమంతగా మిగలదు దాన్ని కూడా త్వరలో బ్రాడ్‌గేజ్‌కింద మార్చివేస్తే, మనం మరింతగా సంతోషిస్తాము

సిమ్లా, డార్జిలింగ్ మొదలైన నగరాలను చేరడానికి మౌంటెన్‌గేజ్‌ని మాత్రం మిగిల్చి, తక్కిన రైల్వేలను బ్రాడ్‌గేజ్‌కింద మార్చడంతో పాటు జంట రైలుమార్గాలను వేయడానికి నయితం ఇప్పటికంటె చురుకుగా పని జరగాలి. ఒంటి రైలు మార్గం ఒక విధంగా ఒంటికాలి నడక వంటిదే!

బంగ్లాదేశ్ అవతరణ: దాని ఆర్థిక ఫలితాలు

బంగ్లాదేశ్ స్వతంత్ర రాజ్యంగా వేరువడి, పాకిస్తాన్‌తో పూర్తిగా తెగతెంపులు చేసుకొనడం వల్ల పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ దాపు దెబ్బతిన్నది. కాగా, కొత్త రిపబ్లిక్ అవతరణ వల్ల, దానితో మైత్రి వల్ల ఇండియాకు, అదే సమయంలో కొత్త రిపబ్లిక్‌కు ఆర్థిక ప్రయోజనం చేకూరనున్నది.

బంగ్లాదేశ్ అవతరించక ముందు పాకిస్తాన్ ఎగుమతుల మొత్తం విలువ ఎంతో నాకు ఖచ్చితంగా తెలియదుగాని, బహుశా 450 కోట్ల రూపాయలకు మించివుండక పోవచ్చు. ఇందులో "తూర్పు పాకిస్తాన్"నుంచి ఎగుమతుల విలువ 300 కోట్లు కాగా, మిగిలిన 150 కోట్లు మాత్రమే పశ్చిమ పాకిస్తాన్‌నుంచి జరిగే ఎగుమతులు. బంగ్లాదేశ్ విడిపోవడంతో పాకిస్తాన్‌కు ఎగుమతుల ఆదాయం దాదా తగ్గిపోతుంది. ముడిపదార్థాల కొరతవల్ల పాకిస్తాన్ పరిశ్రమలకు పెద్ద దెబ్బ తగలబోతుంది. ఇంతకుముందు తన తూర్పు విభాగంనుంచి చౌకగా లభించే ముడి పదార్థాలను ఇప్పుడు దూరపు దేశాలనుంచి ఎక్కువ ఖరీదుకు అది కొనుగోలు చేయవలసి వుంటుంది. అయితే, పాకిస్తాన్‌లో ఉత్పత్తి వ్యయం ఎక్కువ. అందువల్ల విదేశాలతో అది పోటీచేయలేదు.

కనుక, అది ఇదివరకువలె 150 కోట్ల రూపాయల విలువమేరకు ఎగుమతులు చేయగలదా అన్నది కూడా సందేహమే. దాని ఎగుమతులు బాగా తగ్గిపోవడం జరిగితే ఆశ్చర్యపడ నక్కరలేదు.

ఇంతేకాదు. పశ్చిమ పాకిస్తానీ పారిశ్రామిక వస్తువులకు ఇది వరకు తూర్పుపాకిస్తాన్ ఒక మార్కెట్‌గా ఉపయోగపడేది. ఇప్పుడు ఆ మార్కెట్ పోయిందువల్ల దాని పరిశ్రమలెన్నో మూతపడడమో, లేక ఉత్పత్తిని తగ్గించుకొనడమో జరుగుతుంది. ఇందువల్ల అక్కడ నిరుద్యోగం పెరగకతప్పదు.

స్వతంత్రరాజ్యంగా అవతరించడంవల్ల బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదం జరుగబోతున్నది. దానికి బొగ్గుగాని, ఆవనూనె కాని లేవు. ఈ రెండింటిని అది ఇండియానుంచి వరసమైన ధరలకు తెప్పించుకోవచ్చు. ఇంతకుముందు ఈ వస్తువులను అది దూరదేశాలనుంచి ఎక్కువ ధరకు తెప్పించుకునేది. ఇప్పుడు ఇండియా సప్లయి చేయగలదు గనుక ఆ ఇబ్బంది తప్పుతుంది. నిత్య జీవితావసర వస్తువులేకాక, యంత్రాలను, ఎరువులను బంగ్లాదేశ్ దిగుమతి చేసుకోవచ్చు. దానికి సుమారు 200 కోట్ల రూపాయల విలువ చేసే జనవరవార వున్నది. 300 తేయాకు తోటలున్నాయి. జనవరవారను, తేయాకును ఎగుమతిచేసి విదేశీ ద్రవ్యాన్ని సంపాదించుకొని తన ఆర్థిక ప్రగతికి ఆదరాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇదివరలో అయితే, తూర్పు పాకిస్తాన్ సంపాదించుకున్న విదేశీ మారకపు ద్రవ్యమంతా ఉమ్మడి పాకిస్తాన్‌కు చెందేది. దాన్ని ఎలా, ఎక్కడ ఖర్చుచేయాలో పాకిస్తాన్ ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్ణయించేది. పాక్ ప్రభుత్వం తన తూర్పు విభాగం కోసంకాక పశ్చిమ విభాగంకోసం అదనాన్ని ఖర్చుచేసేది. ఇప్పుడు అదాదలేదు. మొత్తంనంవిదేశీ ద్రవ్యాన్ని తన కోసమే బంగ్లాదేశ్ ఖర్చుచేసుకోవచ్చు. తనకు కావలసిన సహాయం కోసం అది ఏవిదేశంతోనైనా ఇష్టవచ్చినరీతిగా ఒప్పందంకుదుర్చుకోవచ్చు. ఇంతకు ముందు అలా కాదు. తనకు లభించిన విదేశీ సహాయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం పశ్చిమ పాకిస్తాన్ కోసం వినియోగించుకునేది. మొత్తం విదేశీ సహాయంలో మూడింట రెండు వంతులను పశ్చిమ పాకిస్తాన్‌లో ఖర్చుచేసేవారని చెబుతారు. తమను ఇంతగా నిర్లక్ష్యం చేయడంవల్లనే బంగ్లాదేశ్ ప్రజలకు పాకిస్తాన్ పట్ల ఆసంతృప్తి పెరిగింది.

అసలు బెంగాల్‌ను రెండు భాగాలుగా విభజించడమే పెద్దతప్పు. తూర్పుబెంగాల్ వ్యవసాయంలోను, పశ్చిమబెంగాల్ పరిశ్రమలలోను బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాలు.

పశ్చిమబెంగాల్ తన కొరతను పూరించుకొనడానికి ప్రయత్నాలు చేసింది, ఇప్పుడు అది జనవరవార విషయంలో దాదాపు స్వయంసమృద్ధంగా వున్నది. కాని, చేపలకొరత ఇంకా మిగిలివున్నది. గత 25 సంవత్సరాలలోను ఈ కొరత తీరనే లేదు. చేపల ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది. బంగ్లాదేశ్ అవతరించడంతో చేపలసప్లయి పెరుగుతుంది. వాటి ధర తగ్గుముఖంవలె ఉభయదేశాలకు లాభం కలగుతుంది. తన చేపల అమ్మకంవల్ల సంపాదించిన ధనంతో బంగ్లాదేశ్ ఉక్కు, సూనె మొదలైనవాటిని ఇండియానుంచి కొనుక్కోవచ్చు. ఈ విధంగా బంగ్లాదేశ్ అవతరణతో రెండు దేశాలమధ్య కృత్రిమపు సరిహద్దులు మాయమయినాయి రెండు దేశాలకు ప్రయోజనం చేకూరనున్నది.

బంగ్లాదేశ్‌ను కోల్పోవడంవల్ల పాకిస్తాన్ పేదదేశం కాగలదు. దాని ఆర్థికవృద్ధి బాగా తగ్గిపోతుంది. ఇందువల్ల ఏ రాయితీలు పరిశ్రమలకు లభించినా ఎక్కువగా నిరుద్యోగం ప్రబలుతుంది. కాగా, బంగ్లాదేశ్‌కు కొంచెం నిమితం చిక్కగానే దాని ఆర్థికవ్యవస్థ పెద్ద అంగలు వేసుకుంటూ పురోగమిస్తుంది.

శ్రీ ★★★

ఆంధ్రప్రదేశ్‌లో వివిధపక్షాల నామినేషన్లు

(1 వ పేజీ తరువాయి)

ముదినేపల్లి : పల్లూరుపల్లి వెంకటరామారావు, పొట్లూరి సత్యప్రసాదు.

గుడివాడ : పుట్టగుంట వెంకటసుబ్బారావు.

బాపట్ల : కోన ప్రభాకరరావు.

మునగోడు : పాల్వాయి గోవర్ధనరెడ్డి.

అక్కెట్టిపేట : లక్ష్మయ్య, చుంచులక్ష్మయ్య లక్ష్మయ్య (చుంచు).

తుంగతుర్తి : దోంగర జనార్దన్.

పర్కాల : నరసారెడ్డి.

ఇందుర్తి : ముకుందరెడ్డి.

పెదకూరపాడు : పఠేమున్నిసా బేగం మహ్మద్ మూసా.

పోలవరం (షెడ్యూలుతెగ) కణితి రాములు.

కొవ్వూరు కుంటముక్కల బుచ్చిరాయుడు, శ్రీరామచంద్రరావు సిన్నమనేని.

గోపాలపురం: వంతకాని నరసింహమూర్తి.

దెందులూరు: రామమోహనరావు, మోట వర్తి.

అత్తి : చేలంగొండి నారాయణరావు.

తణుకు: గన్నమనేని సత్యనారాయణ మూర్తి.

ఆచంట: అచంటకుమార్. గంటా.

పాలకొల్లు : కొండకలూరి వెంకటేశ్వరరావు.

రామచంద్రపురం : రామచంద్రరావు, అల్లా వీర్రాజు వర్తనాడు.

పిఠాపురం : యల్లా సూర్యనారాయణ మూర్తి.

రాజమండ్రిలో

రాజమండ్రి: ప్రభాకరచౌదరి చిట్టూరి.

చింతపల్లి : ఇంగువ రామన్న ఎడాలు

నరసీపట్నం: రాజాపాగి సూర్యనారాయణ రాజు. సూర్యనారాయణరాజు శ్రీ రాజాపాగి శ్రీ రాజాపాగి సూర్యనారాయణరాజు.

ఎలమంచిలి: నాగిరెడ్డి నాగేశ్వరరావు.

పర్వతాల: దుంద్రం అప్పలనాయుడు.

అనకాపల్లి: పి. వి. తలపతిరావు, పోకల వెంకట తలపతిరావు.

గిద్దలూరు: వాడకట్టు వెంకటసుబ్బయ్య.

ఉదయగిరి: గణపం రాజారామిరెడ్డి, చెంచు రామయ్య, పొన్నబోయిన, చిన్నారెడ్డి అంపాటి.

అనంతపూర్ : ఇ. వి. సుబ్బరాజు, కరణం రామచంద్రరావు, వేదాంతం లక్ష్మయ్య.

రాయదుర్గ: తిమ్మప్ప, నారాయణరెడ్డి భీమప్ప.

వర్తకొండ: ఈశ్వరరెడ్డి.

ఆలూరు: ఈరన్న.

ధర్మవరం: అనంతరెడ్డి జి, గొనుగుంట్ల అనంతరెడ్డి; చిన్న నరసింహారెడ్డి.

పింగళమల కలవాల రామయ్య తిమ్మారెడ్డి, కృష్ణయ్య. దావూద్ సాహెబ్, ఆళ్ళగడ్డ: మన్నే రామగోవిందారెడ్డి.

పెనుకొండ : సోమందపల్లి నారాయణ రెడ్డి.

పులివెందుల : దేవిరెడ్డి నారాయణరెడ్డి, కె పి. మద్దులేటిరెడ్డి.

రాజంపేట: రత్న ప్రభావతి. బండారు.

కోడూరు: శ్రీరాములు గుంటి నరసింహులు రాజబోయిన. వెంకటసుబ్బయ్య విడిగుంట.

కుప్పం: డి. వెంకటేశం.

బంగారుపాళెం: ఎం, ముని స్వామి. పిల్లయ్య.

చిత్తూరు: ఇబ్రహీం.

దుగ్గిరాల: బొంతు గోపాలరెడ్డి.

మాచెర్ల: చిన్న ఓంగారెడ్డి.

నరసరావుపేట: కొత్తూరి వెంకటేశ్వర్లు; బొంగెటి కృష్ణారెడ్డి.

గురజాల: మందపాటి నాగిరెడ్డి.

చిత్తూరు: వి. రామచంద్ర నాయుడు దేవరపల్లి అంజనేయులు నాయుడు, ఎం. జానకి రామిరెడ్డి, ఎస్. విశ్వనాథం.

పేనుమాట: వి మునిసామప్ప;

గొంతు సుందర అప్పలనాయుడు, మజ్జి అప్పలస్వామినాయుడు. గొల్ల కృష్ణానాయుడు.

తుని: ఎస్. విజయలక్ష్మి, శ్రీ రాజావత్సవాయ వెంకట సింహాద్రి సుబ్రహ్మణ్యం జగపతిరాజు. శ్రీ రాజావత్సరాయ వెంకట కృష్ణంరాజు బహదూర్.

మంగళగిరి: పేములపల్లి శ్రీకృష్ణ. తులా బందుల నాగేశ్వరరావు.

విజయకొండ: ఎట్టూరి వెంకట్రావు, ఆదినారాయణ పాలుగు.

నందిగామ: వసంత నాగేశ్వరరావు, చింతా వెంకటేశ్వరరావు.

కొమరగిరి కృష్ణమోహన్. రావు, అంబడిపూడి రాధాకృష్ణమూర్తి.

గన్నవరం

గన్నవరం: అట్లూరి శ్రీపన్నారాయణ, కాట్రగడ్డ పెద్దిపెంకటనాయుడు, కాటమల వెంకటరత్నం

నందిగామ: దేవిరెడ్డి వెంకటరెడ్డి, పుడు మోహన్. కొత్తెల వెంకటేశ్వరరావు.

ఎల్లవరం: కారం దావన్నదొర: రత్నాబాయ్ తాడవల్లి.

ఆదోని : ఎ. సత్యనారాయణ.

మలక్ పేట: గుడులింగం ఎస్. పీతయ్య; పున్నయ్య.

శ్రీకాళహస్తి నుంచి

కాళహస్తి: పగడాల దిర్మారావు.

వాయల్పాడు: చింతల రవీంద్రరెడ్డి, కడప సుధాకరరెడ్డి, ఆర్. ద్వారకానాథ్‌రెడ్డి.

పిళ్ళేరు: మోగలపల్లి పుల, టి. వెంకటరెడ్డి నాయుడు, సార రామయ్యనాయుడు

తిరువతి: విజయ కిషయజీ, విజయదాస్, నందికొట్కూరు: భాసిం బి. సుబ్బారెడ్డి. రామకృష్ణకర్మ.

ముషీరాబాద్: పి. మోహనరెడ్డి.

గద్వాల్: డాక్టర్ సూర్యప్రకాశ్ తైప్పాల్.

పీతారామదాగ్ : మోహియుద్దీన్ అలీ ఖాన్, అహ్మద్ హుస్సేన్. గులాం సమ్దాని, చక్రపాణి, షఫియుల్ రహమాన్, శ్రీమతి అబీద్ బిల్కామి.

అనిఫ్‌నగర్ : పటోర్ రహ్మత్‌అలీ.

బూరుగుపూడి : వారే పద్మరాజు.

కడియం : పిల్లి మధాకరరావు.

దేవరకొండ: గుడుగుంట్ల లక్ష్మయ్య. దీప్‌సింగ్ చోహాన్.

ఆలూరు: బి. కృష్ణప్ప.

పణ్యం : పి. మల్లికార్జునశాస్త్రి

కర్నూలు : ఎం. ఎ. అలీం, మహ్మద్ ఇస్మాయిల్. బొమ్మన వెంకట కృష్ణారెడ్డి. నజీర్ అహ్మద్.

ధోన్ : పి పుల్లయ్య.

నంద్యాల: ఎ. శబీర్.

నర్సాపూర్: వేదాంతం వెంకటసుబ్బారావు: సత్యనారాయణరాజు.

పాలకొల్లు: సి.హెచ్. హరిరామతోగయ్య. పోలిశెట్టి సూర్యారావు. అచంటపెదగోపాలం. పోలిశెట్టి వీరాస్వామి.

పాణ్యం: షేక్ కరిబుల్లా. చేకాటి లక్ష్మయ్య, ఎం. కొమరయ్య. సి.హెచ్. కానియ్య. ధుర్యా లచ్చిరామ. ఎం, ఎస్. ఎదూరు, బాడుగుండ్ల రంగారావు. కమూజాన్

విజయవాడలో

ఇంతవరకు విజయవాడ తూర్పు. పశ్చిమ అసెంబ్లీ నియోజక వర్గాలకు 18 నామినేషన్లు దంకపాలు. పైలవరం నియోజక వర్గాలకు తొమ్మిది నామినేషన్లు ఆయా రిటర్నింగ్ ఆఫీసర్ల వద్ద దాఖలు అయాయి.

నేడు విజయవాడ తూర్పు నియోజకవర్గానికి డాక్టర్ బండ్యాల శంకర్ (ఇండిపెండెంటు). శ్రీ వెల్లంకి సుబ్బారావు (సి.పిఐ), శ్రీ గోపరాజు లవణం (పార్టీరహిత పార్టీ), శ్రీ తియ్యకూర వెంకటరెడ్డి (ఇండిపెండెంటు) నామినేషన్లను దాఖలుచేశారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి శ్రీ ఆసిఫ్‌షా (కాంగ్రెసు), శ్రీ వడుకు సాహెబ్ (కాంగ్రెసు), శ్రీ గుడివర్తి అశ్వర్థ వెంకటనారాయణ (ఇండిపెండెంటు). శ్రీ బూరాడ శీతారామయ్య, శ్రీ తొగుపల్లి కోదండపాణి (ఇండిపెండెంటు) నామినేషన్లను దాఖలు చేశారు.

కంకిపాడు నియోజకవర్గానికి శ్రీ చక్కా వెంకట సుబ్బారావు (ఇండిపెండెంటు) శ్రీ వీరమాదనేని సుబ్రహ్మణ్యేశ్వరరావు (జనసంఘం) నామినేషన్లను దాఖలు చేశారు.

పైలవరం నియోజక వర్గానికి శ్రీ దగుమిల్లి మధుసూదనరావు (ఇండిపెండెంటు) శ్రీ మర్సీను కోటయ్య (సి. పి. ఐ) నామినేషన్లను దాఖలు చేశారు.

రేపల్లెలో నామినేషన్లు

తెనాలి, ఫిబ్రవరి 7— రేపల్లె నియోజకవర్గంలో శ్రీ నారాయణబాబు మస్తానీరావు. శ్రీ బోలిశెట్టి వేణుగోపాల కృష్ణమూర్తి. మొన్న తెనాలి ఆర్. డి. ఓ వద్ద నామినేషన్లు దాఖలు చేశారు.

కూచినపూడి నియోజకవర్గంలో ఇండిపెండెంటు అభ్యర్థిగా శ్రీ పరుచూరి వెంకటరత్నం నామినేషన్ దాఖలు చేశారు.

మార్కాపురం డివిజన్‌లో

మార్కాపురం, ఫిబ్రవరి 7— రెవిన్యూ డివిజన్‌లో ఒ గిద్దలూరు, మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ క్రిందివారు ఇప్పటికి తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసరు. డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. ఓంకారం ఎదుట దాఖలుచేశారు.

మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి శ్రీయుతులు సబ్బరాని యలరెడి. ఓంకి రామిరెడ్డి. షేక్ అబ్దుల్‌గని, బొడ్డా వలమారెడ్డి, కందుల ఓబులరెడ్డి, అమ్మరాజుమయ్య దాఖలు చేశారు.

శ్రీ అడపాల కుప్పుస్వామి జనసంఘం అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు. వీరు మొత్తం 14 నామినేషన్ పత్రాలను దాఖలుచేశారు.

గిద్దలూరు శాసన సభ నియోజకవర్గానికి శ్రీ శిలం కోటిరెడ్డి. జనసంఘం అభ్యర్థిగా, వాడకట్టు వెంకటసుబ్బయ్య స్వతంత్ర అభ్యర్థిగా మూడు నామినేషన్ పత్రాలను దాఖలుచేశారు.

శ్రీ కందుల ఓబులరెడ్డి రెండు నామినేషన్లను శ్రీ దేవినేని యోగయ్య స్వతంత్ర అభ్యర్థిగా మొత్తం ఎనిమిది నామినేషన్లను దాఖలుచేశారు.

శ్రీ అప్పన్నదొర నామినేషన్

విజయనగరం, ఫిబ్రవరి 7 — స్థానిక మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ అప్పసాని అప్పన్నదొర మొన్న రిటర్నింగ్ ఆఫీసరు వద్ద శాసనసభకు తమ నామినేషన్ పత్రాన్ని దాఖలుచేశారు. ఈ నామినేషన్‌కు లోక్‌సభ సభ్యులు శ్రీ పి. వి. జి. రాజు బలపరిచారు.

గన్నవరం

గన్నవరం: అట్లూరి శ్రీపన్నారాయణ, కాట్రగడ్డ పెద్దిపెంకటనాయుడు, కాటమల వెంకటరత్నం

నందిగామ: దేవిరెడ్డి వెంకటరెడ్డి, పుడు మోహన్. కొత్తెల వెంకటేశ్వరరావు.

ఎల్లవరం: కారం దావన్నదొర: రత్నాబాయ్ తాడవల్లి.

ఆదోని : ఎ. సత్యనారాయణ.

మలక్ పేట: గుడులింగం ఎస్. పీతయ్య; పున్నయ్య.

శ్రీకాళహస్తి నుంచి

కాళహస్తి: పగడాల దిర్మారావు.

వాయల్పాడు: చింతల రవీంద్రరెడ్డి, కడప సుధాకరరెడ్డి, ఆర్. ద్వారకానాథ్‌రెడ్డి.

పిళ్ళేరు: మోగలపల్లి పుల, టి. వెంకటరెడ్డి నాయుడు, సార రామయ్యనాయుడు

తిరువతి: విజయ కిషయజీ, విజయదాస్,

సూజివీడు అభ్యర్థిగా ఎం.ఆర్.అప్పారావు

కేంద్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 7— సూజివీడు నియోజకవర్గానికి శ్రీ ఎం, ఆర్. అప్పారావును, చార్మినార్‌కు శ్రీ ఎం.ఎ, షకూర్‌ను, ఎల్లారెడ్డికి శ్రీ ఎల్లయ్యను నిర్ణయించినట్టు కేంద్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం గత రాత్రి ప్రకటించింది.

గుంటూరు జిల్లాలో జనసంఘం అభ్యర్థులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఫిబ్రవరి 7—రాష్ట్ర జనసంఘం పంయుక్త కార్యదర్శి శ్రీ రా మా దా రి గుంటూరు జిల్లాలో పోటీచేసే ఈ క్రింది అభ్యర్థుల పేర్లను ప్రకటించారు:

బాపట్ల: శ్రీ వారి గురవారెడ్డి: నరసరావుపేట శ్రీ మందవ బంగారామకృష్ణమూర్తి; పొన్నూరు: శ్రీ జి. వీరరాఘవాచార్య, మంగళగిరి: శ్రీ తమ్మిశెట్టి రామకృష్ణ; తెనాలి: శ్రీ కోదూరు సాంబశివరావు చౌదరి.

గుడివాడ, ముదినేపల్లిలో రిపబ్లికన్ పార్టీ పోటీ

గుడివాడ, ఫిబ్రవరి 7— రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ పశ్చిమ నియోజకవర్గానికి గుడివాడ, ముదినేపల్లి నియోజకవర్గాల నుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

మార్క్సిస్టు అభ్యర్థులు

విజయవాడ, ఫిబ్రవరి 7— ఈ క్రింది నియోజక వర్గాలలో తమ పార్టీ అభ్యర్థులుగా ఈ క్రిందివారిని నిర్ణయించినట్టు ప్రదేశ్ మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎస్. ప్రసాదరావు నేడు ప్రకటించారు.

అత్తిలి: శ్రీ బల్లి కామరయ్య, పోన గిరి: శ్రీ కె. రంగారెడ్డి, పులివెందుల శ్రీ కుప్పాల సుబ్బన్న.

పంతకూలపాలెం రిజర్వుడు నియోజకవర్గంలో ఇండిపెండెంటుగా పోటీచేస్తున్న శ్రీ తవనం చెందయ్యను బలపరచాలని కూడా ప్రదేశ్ కమిటీ నిర్ణయించినట్టు ఆయన తెలియజేశారు.

45 స్థానాలకు ప్రజాసమితి అభ్యర్థుల నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 7— తెలంగాణా ప్రజా సమితి పార్లమెంటరీ బోర్డు ఈ సాయంత్రంవరకు 45 నియోజకవర్గాలలో అభ్యర్థులను నిర్ణయిస్తూ వారిపేర్లను విడుదల చేసింది.

ఇందులో పోటీలిస్టుపార్టీ తరపున ప్రత్యేక తెలంగాణా వారి పై పోటీచేస్తున్నవారి పేర్లు కూడా పేర్కొనడం జరిగింది.

పోటీలిస్టు పార్టీ రాష్ట్ర శాఖ రాష్ట్రంలో ఇంతవరకు పది స్థానాలకు అభ్యర్థుల పేర్లు ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రజాస్వామిక ఫ్రంట్ అభ్యర్థులు

127 సీట్లలో పేర్లు ప్రకటన

కలకత్తా ఫిబ్రవరి 7 — పౌర కాంగ్రెసు, బంగ్లాకాంగ్రెసు ఎస్. ఎస్. పి, ఇండియన్ అవామీలీగ్‌లతో కలసిన పశ్చిమ బెంగాల్ ప్రజాస్వామిక సంఘటన వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసే 127 మంది అభ్యర్థుల పేర్లను నిన్న ప్రకటించింది.

ఆ సంఘటన సంయుక్త కన్వీనర్ శ్రీ సుశీల్ కుమార్‌ధారా (బంగ్లా కాంగ్రెసు) శ్రీ అశోక్‌కృష్ణదత్త (పా. కాం.) పత్రికా గోష్ఠిలో ఈ జాబితాను విడుదలచేశారు. ప్రజాస్వామిక సంఘం అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, మాజీ మంత్రి శ్రీ సుశీల్ కుమార్‌ధారా తమ పార్టీ నియోజక వర్గాలనుంచి తిరిగి పోటీచేస్తారని వారు తెలియజేశారు.

పౌర కాంగ్రెస్ అభ్యర్థులలో డజన్ మంది నాయకులు మరుగుదు కూడా వున్నారు.

పార్టీల వారీగా అభ్యర్థులు: పౌర కాంగ్రెసు 75, బంగ్లా కాంగ్రెసు - 33, ఇండియన్ అవామీలీగ్ - 16, ఎస్. ఎస్. పి - 3.

మరికొద్ది రోజులలో సంఘటన అభ్యర్థుల మరి ఒక జాబితా ప్రకటిస్తామని వారు తెలియజేశారు.

గుజరాత్ జనసంఘంచే 19 మంది పేర్లు ప్రకటన

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 7— జనసంఘం గుజరాత్ శాఖ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే 19 మందితో కూడిన నాల్గవ జాబితాను నిన్న ప్రకటించింది వీటితో కలుపుకొని మొత్తం 97మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

నేడు ప్రకటించిన అభ్యర్థులలో ఒక జర్నలిస్టు పేరుకూడా ఉంది.

దండూకా నియోజకవర్గం నుంచి జనసంఘం గుర్తులో ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ ద్వారకాదాస్ అభ్యర్థి వర్గంలో పౌర కాంగ్రెసును పోటీచేయదు.

ఇటీవలి యుద్ధంలో మరణించిన సైనికుల కుటుంబాలకు ఒక నోపాధి నిమిత్తం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డీలర్లుగా పనిచేయడానికి ఉత్తర్వులను జారీచేసి అందజేస్తున్న ప్రధాని ఇందిరాగాంధి

రాష్ట్రపతితో బ్రిటిష్ విదేశాంగ మంత్రి భేటీ

న్యూఢిల్లి, ఫిబ్రవరి 7— బ్రిటిష్ విదేశాంగమంత్రి సర్ అలెక్‌డగ్లస్‌హ్యూమ్ నేటి ఉదయం రాష్ట్రపతి భవన్‌లో శ్రీ వి. వి. గిరిని కలుసుకుని 15 నిమిషాలు చర్చలు జరిపారు.

హ్యూమ్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో రేపు చర్చలు జరుపుతారు.

ఇండియా - బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక చర్చలు నేడు విదేశాంగశాఖ కార్యాలయంలో అధికారుల స్థాయిలో ప్రారంభమైనవి.

బ్రిటిష్ ప్రతినిధులకు ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ పర్సీ చెరస్సు గార్వే నాయకత్వం వహిస్తున్నారు. ఇంకా వీరికి బ్రిటిష్ విదేశాంగ శాఖ అండర్ సెక్రటరీ సేన్లీ టాప్సన్, ఢిల్లీలోని బ్రిటిష్ హైకమిషన్ అధికారి పి. జె. ఇ. మిసీ, దక్షిణాసియా శాఖ అధిపతి పదర్ లెంన్ ప్రభృతులు వున్నారు.

ఇండియా తరపున విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్. శ్రీ ఎస్. తె. జెస్సు, శ్రీ పి. ఎస్. మీనన్. బ్రిటన్‌లోని భారత రాయబారి శ్రీ పంత్ ప్రభృతులు వున్నారు.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ నేటి సాయంత్రం భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌తో చర్చలు జరిపారు.

వీరు ఉభయులు రేపుకూడా మరొకసారి చర్చలు జరుపుతారు.

"అభ్యర్థులఎన్నికపై పార్టీలో తిరుగుబాటు అంటూ లేదు"

కాంగ్రెసు నాయకుడు శ్రీ మోహన్ ధారియా ప్రకటన

పూనా, ఫిబ్రవరి 7— వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థుల నిర్ణయం విషయంలో అసంతృప్తి చెందిన వారు అధికార కాంగ్రెసులో తిరుగుబాటు చేశారన్న వార్తలను కేంద్ర ప్రణాళికా శాఖ స్టేట్ మంత్రి శ్రీ మోహన్ ధారియా నిన్న గట్టిగా ఖండించారు.

అభ్యర్థుల ఎన్నికపై పార్టీలో రెచ్చగొట్టడానికి జరిగే ప్రయత్నాలను కనిపెట్టి వుంచవలసిందని ఆయన పార్టీ నాయకులను హెచ్చరించారు.

ఇక్కడి ఎత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ మొత్తంమీద యోగ్యతనుబట్టి నిర్ణయించడం జరిగిందని ఆయన చెప్పారు. అయితే అభిప్రాయభేదాలు లేవని కాదు చెప్పకూడదని అయినప్పటికి కక్షలు తొలగిపోతాయన్న విశ్వాసం తనకు కలదని శ్రీ ధారియా చెప్పారు.

సమ్మె చేయడానికి రసాయనాల విద్యార్థుల నిర్ణయం

నాగపూర్, ఫిబ్రవరి 7— మహారాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ ఎ. కె. తిడ్డుకెను కాంగ్రెసు టిక్కెట్టు ఇవ్వనందుకు నిరసనగా వచ్చే వారం నుంచి ఆ ప్రాంతంలో అన్ని కళాశాలలోను, సమ్మెలు జరుపుతామని పదిమంది విద్యార్థులు, భండారా గోందియా జిల్లాలోని యువజన సంఘాలు, మహారాష్ట్ర ప్రదేశ్ విద్యార్థి కాంగ్రెసు విభాగ శాఖ నేడొక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

త్వాన్ని బలపర్చాలని కూడా పార్టీ నిర్ణయించింది.

పౌర కాంగ్రెస్ అభ్యర్థులు

పౌర కాంగ్రెసు గుజరాత్ రాష్ట్ర శాఖ నిన్న అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసే అనుగుడు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

నేడు ప్రకటించిన అభ్యర్థులలో ఒక జర్నలిస్టు పేరుకూడా ఉంది.

వీటితో పార్టీ ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య 130 కి చేరింది.

నేషనల్ లేబర్‌పార్టీ పోటీచేసే నియోజకవర్గాలలో పౌర కాంగ్రెసును పోటీచేయదు.

బంగ్లా యువ వీరులు

కలకత్తా, ఫిబ్రవరి 7— బంగ్లాదేశ్ విమోచనోద్యమంలో పాల్గొన్న యువ వీరులు ఇరువురు నిన్న షేక్ ముజిబుర్ రహమాన్‌తో సమావేశమైనారు.

గెరిల్లా నాయకుడు టూషాయిల్ అహ్మద్‌ను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి పరిచయం చేశారు.

రెండవ యువ వీరుడు రహమాన్ పెద్ద కుమారుడు కమాల్ హాసేన్. ఈయన బంగ్లాదేశ్ ఉద్యమంలో గెరిల్లా నాయకుడుగా పనిచేశారు.

ఫిబ్రవరి 16 నుంచి మలేసియా ప్రధాని రంగూన్ పర్యటన

కౌలాలంపూర్, ఫిబ్రవరి 7— అక్షర వ్యవహారాలకొరకు పేర్కొనిన అగ్నేయాసియా దేశాల సంస్థలో చేరవలసిందిగా బర్మా ప్రభుత్వాన్ని ఒప్పించే నిమిత్తం మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రజాక్ ఈ నెల 16 నుంచి మూడు రోజులు రంగూన్ సందర్శిస్తారు.

అయితే చేరాలని సభ్యులుగా వున్న ఈ సంస్థలో చేరవలసిందిగా ఎన్నిసార్లు ఆహ్వానించినప్పటికి బర్మా ఇంతవరకు జవాబు ఇవ్వలేదు

ఈ సంస్థలో చేరడానికి కంబోడియా, లావోస్, దక్షిణ వియత్నాం, ఉత్తర వియత్నాంలను ఆహ్వానించారు.

రజాక్ రంగూన్ పర్యటన సందర్భంలో వివిధ అంశాలపై జనవరి నెలలో ఎప్పుడు జరుపుతారు.

బంగ్లాలో నాన్-బెంగాలీల కడగండ్లు

శ్రీ రహమాన్‌కు పాక్ ప్రెసిడెంట్ టెలిగ్రామ్ సందేశం

కలకత్తా ఫిబ్రవరి 7—పాకిస్తాన్ ప్రెసిడెంట్ టిక్కా ఖాన్ పక్షాన ఒక సందేశాన్ని ఇక్కడ వున్న బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ ముజిబుర్ రహమాన్‌కు అందచేశారు.

బంగ్లాలోని "నాన్-బెంగాలీల కడగండ్ల" గురించి ఆ సందేశంలో ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

"మీరు తమకు సహకారమే యివ్వగలం" అని బంగా ప్రతినిధివర్గం ప్రతినిధి ఒకరు ఇక్కడి పి. టి. ఐ విలేకరితో అన్నారు.

30 లక్షలమంది అమాయకులైన బెంగాలీలను మారణహోమంగా హత్య చేసిన తరువాత మా సహకారం ఎలా వుంటుందో మీరు తెలుసునని అయన అన్నారు.

పరంగల్‌లో అగ్నిప్రమాదం

వరంగల్, ఫిబ్రవరి 7—ఇక్కడ బట్టల దుకాణాలు వున్న బజారులో మొన్న వంటలందిన అగ్నిప్రమాదంలో ఒక్క దుకాణం పూర్తిగా దగ్ధమైపోయింది. దాదాపు రెండు లక్షల రూపాయల విలువగల వస్త్రాలు తగులబడిపోయినట్లు తెలుస్తున్నది. సమాచారం అందిన వెంటనే వరంగల్లు అగ్నిమాపకదళం హుటాహుటిని ఆ ప్రాంతానికి వెళ్ళింది. అయితే నీటి సరఫరా లేని కారణంగా వారు మంటలను అర్పలేకపోయారు.

తాజ్‌పూర్ నుంచి శ్రీ కర్పూరి పోటీ

బీహార్ సోషలిస్టు పార్టీ అభ్యర్థుల రెండవ జాబితా

పాట్నా, ఫిబ్రవరి 7— బీహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సోషలిస్టు పార్టీ మరి 19 స్థానాలకు పార్టీ అభ్యర్థుల రెండవ జాబితా నేడు విడుదల చేసింది.

ఈ జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ చైర్మన్ శ్రీ కర్పూరీ ఠాకూరి చేరు కూడా వుంది.

శ్రీ ఠాకూర్ దర్భాంగా జిల్లాలో వి తాజ్‌పూర్ నియోజకవర్గంనుంచి తిరిగి పోటీ చేస్తారు.

బీహార్‌లో సోషలిస్టు పార్టీ మొత్తం అన్నిసీట్లకు (261) పోటీ చేస్తున్నది.

కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7—ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. రెండు నియోజక వర్గాలలో అభ్యర్థులను మార్చడానికి నిన్నటి సమావేశంలో నిర్ణయించారు.

కరీంనగర్ జిల్లాలోని ఇందుర్తి నియోజక వర్గంనుంచి శ్రీ బద్దం ఎల్లారెడ్డి పోటీ చేస్తారు. లోగడ ఈ నియోజకవర్గంలో మరి ఒకరి పేరు ప్రకటించారు. అదే విధంగా అదిలాబాద్ జిల్లా అసిఫాబాద్ (షెడ్యూల్డ్ తెగ) నియోజకవర్గంలో శ్రీ సైదం మోతి పోటీ చేస్తారు.

తమ పద్ధతును కొనసాగిస్తూ 'ప్రోగ్రెసివ్ ఇండిపెండెంట్స్' చేసిన విజ్ఞప్తులను పార్టీ పరిశీలించిందనీ, తాము బలపర్చే అభ్యర్థుల పేర్లను త్వరలో ప్రకటిస్తామని నేడు చేసిన ప్రకటనలో తెలియజేశారు.

కమ్యూనిస్టుపార్టీ లోగడ పన్నెండు మంది పార్టీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

ఆసియాలో తీవ్ర ఘర్షణలు

అగ్రరాజ్యాలకు ఇండోనేసియా విజ్ఞప్తి

కౌలాలంపూర్, ఫిబ్రవరి 7— ప్రధాన అగ్రరాజ్యాలు సహకరించకపోయినట్లయితే ఆసియా తీవ్రమైన ఘర్షణలకు వేదికం కానున్నదని ఇండోనేసియా ప్రెసిడెంట్ సుహార్తో నేడు హెచ్చరించారు.

అస్ట్రేలియాలో న్యూటన్ సందర్భంగా ఏర్పాటైన విందులో మాట్లాడుతూ అయన పైవిధంగా హెచ్చరించారు.

హైదరాబాద్‌లో సహకార శిక్షణ విద్యార్థుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7— స్థానికంగా వున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార శిక్షణ కేంద్రంలో చదువుతున్న 150 మంది విద్యార్థులకు గత అయిదు మాసాలుగా స్టైపెండు ఇవ్వకపోవడంతో విద్యార్థులు నేటినుంచి సమ్మె ప్రారంభించారు.

నేటినుంచి సమ్మె ప్రారంభించినట్లు కార్యదర్శి శ్రీ ఎస్ కమల్‌రెడ్డి నేడొక ప్రకటన చేశారు.

ఈ విషయంపై కళాశాల ప్రిన్సిపాల్ దృష్టికి తెస్తానా పరిణామం తెలియాయిందని అయన పేర్కొన్నారు.

భమ్మం దిలా అడవిలో దుర్గాపూజల దొర్నడం

హైదరాబాద్, ఫిబ్రవరి 6— భమ్మం జిల్లా మొండి అనుపల సమీపంలో ఎదిపేసు, ఇరవై మంది ఉగ్రవాదులు దేవదాస్ అనే వ్యక్తిపై దాడిచేసి నిండిన ద్వారాలు తుపాకి హత్యగావించారు

వారందరు రాకిడుద్దులు వేసుకొన్నారు. ఒక స్త్రీ కూడా వున్నట్టు తెలుస్తున్నది.

ఆ ప్రాంతంలో పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు.

ఇంఫాలు దాపనీస్ బృందం ఆగమనం

ఇంఫాల్, ఫిబ్రవరి 7— తెలుపప్రపంచ యుద్ధం జరిగినప్పుడు మణిపూరులో మరణించిన జపాన్ సైనికుల జ్ఞాపకార్థం వారి కుటుంబాలు, బంధువులు, బంధువులు వున్నారు. వీరు అనుమతిపై ఇంఫాలు నుంచి కలకత్తా వెళ్ళారు.

పశ్చిమ బెంగాల్‌లో ఏడు పార్టీల ఐక్యసంఘటన

కొత్త కాంగ్రెసును ఓడించడానికి మార్క్సిస్టు పార్టీ నాయకత్వంలో అవతరణ

కలకత్తా, ఫిబ్రవరి 6—

పశ్చిమ బెంగాల్‌లో జరిగే శాసనసభ ఎన్నికలలో అధికార కాంగ్రెసును, దాని మిత్ర పక్షాలను ఓడించడానికి మార్క్సిస్టు పార్టీ నాయకత్వంలో ఏడు పార్టీలతో వామపక్ష ఐక్య సంఘటన ఏర్పడింది.

రోడర్లో యూనిటీ సెంటర్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, మార్క్సిస్టు ఫార్వర్డ్ బ్లాక్, విప్లవ బంగ్లాకాంగ్రెస్, రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ, వర్కర్స్‌పార్టీ, మార్క్సిస్టుపార్టీ నాయకుల మధ్య చర్చల అనంతరం ఫ్రంట్ అవతరించింది.

ప్రంటి ఏర్పాటుపట్ల సంయుక్త ప్రకటన చేర్కొన్నది.

అధికార కాంగ్రెసు దాని మిత్ర పక్షాలు, అధివ్యయ, కిరాతకులు, మతతత్వ శక్తులను రాబోయే ఎన్నికలలో ఓడించడానికి కలసి కట్టుగా పార్టీలు పని చేయగలవని ఆ ప్రకటనలోవుంది.

హైదరాబాదు వద్ద పంటల పరిశోధన క్షేత్రం?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7—కోటిన్నర రూపాయల వ్యయంతో అంతర్జాతీయ పంటల పరిశోధన క్షేత్రాన్ని నెలకొల్పడానికి హైదరాబాదు సమీపంలో ఒక ప్రదేశాన్ని ఎన్నిక చేయవచ్చునని తెలుస్తున్

మధ్యప్రదేశ్ మాజీ మంత్రులపై అవినీతి ఆరోపణలు: దర్యాప్తుకు ముఖ్యమంత్రి హామీ

రక్లాం, ఫిబ్రవరి 6—

అవినీతి పనులకు దిగిన మాజీ కాంగ్రెస్, ఎస్. వి. డి. మంత్రులపై దర్యాప్తు జరగవచ్చునని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి నేడిక్కడ ప్రకటించారు.

పంజాబ్‌లో కొత్త కాంగ్రెస్‌తో కమ్యూనిస్టుల పొత్తు

ఛండీఘర్, ఫిబ్రవరి 6 — తమపార్టీకి, కమ్యూనిస్టు పార్టీకి మధ్య ఎన్నికల "అవగాహన" దాదాపు అంగీకారం అయినట్టు పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ గియానీ జైల్ సింగ్ నేడు ప్రకటించారు.

12, 13 సీట్లు కమ్యూనిస్టు పార్టీకి ఇవ్వగలమని ఆయన ప్రకటించారు.

ఇక్కడకు సమీపంలోని ఖీర్ గ్రామంలో ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ఏ ఏ పైనాపరే తన ప్రభుత్వం అవినీతిని సహించజాలదని అన్నారు.

అధిష్ఠానవర్గం, ప్రధానమంత్రి కర్నూలుం దిన నిశ్చయంలో మరొకరికిగాని మంత్రివర్గంలో చేరుకోవగలనని తెలియజేశారు.

"ఎన్నికల అనంతరం లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా ఎన్నికైతే నా మంత్రివర్గంలో మంత్రులు "మేన" పెదగా వుండదు" అని అన్నారు.

పాక్ నాయకులకు సముచిత స్థానం

కలకత్తా, ఫిబ్రవరి 6— బంగ్లాదేశ్ ఇంకా పాకిస్తాన్ అంతర్భాగమే నని వాదించే పాకిస్తానీ నాయకులకు సముచిత స్థానం ఏర్పరచు అవసరత్రి మాత్రమేనని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ నేడు ప్రకటించారు.

ఆయన ఇక్కడి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అలా అన్నారు.

మరొక సందర్భంలో పాకిస్తానీ పైనిక ప్రభుత్వం తన దుర్బుద్ధులను కప్పిపుచ్చుకొనడానికి తియ్యటి మాటలు చెబుతుందని, పాకిస్తాన్ వివంతక్కే పాము వంటిదని అన్నారు.

ఈ బహిరంగసభలో జరిగిన ప్రసంగాలలో రవీంద్రనాథ్‌టాగూర్ వ్రాసిన పద్యాలు, పాటల ప్రస్తావనలు పెక్కుసార్లు వచ్చాయి.

టాగోర్ సాహిత్యంపై ముజిబ్‌కు గల మక్కువను ప్రధాని ఇందిర ప్రస్తావిస్తూ ఆయన గురుదేవ్ శిష్యుడని అన్నారు.

బహిరంగ సభ అనంతరం రవీంద్రనాథ్‌టాగూర్ వ్రాసిన రెండు దేశాల జాతీయ గీతాలను ("అమార్ సోనార్ బంగ్లా", "జనగణమన") రెండు వందల మంది బాలబాలికలు పాడారు.

చెకోస్లొవాకియాలో ఇండియన్ రిపబ్లిక్ దినోత్సవం జరిగిన సందర్భంలో భారత రాయబారి శ్రీ ఎస్. హెచ్. దేశాయ్ చెక్ విదేశాంగమంత్రి బొహుస్లావ్ చాపెక్‌తో ముచ్చటిస్తున్న దృశ్యం

ప్రపంచ శాంతి సాధనకు భారత, బంగ్లాదేశ్‌ల దీక్ష

తన గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రధాని ముజిబుర్ రహమాన్ ఉద్ఘాటన

నవభారత నిర్మాణానికి కృషి జరుగుతున్నట్టు ఇందిర వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 6—

కసీనం ఉపఖండంలోనైనా శాంతి ఏర్పడగలదన్న ఆశాభావాన్ని బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్ రహమాన్ నేడిక్కడ వ్యక్తం చేశారు.

"పొరుగు దేశాల పరస్ప సంప్రదింపులు జరగాలనే విధానానికి కట్టుబడి వున్నాం" అని ఆయన అన్నారు.

ఆయన గౌరవార్థం భారత ప్రధాని శ్రీమతి ఇందిర రాజభవన్‌లో విందు చేశారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు:

"మన జాతీయ సంపదను దుర్వినియోగం చేసుకొనరాదు. మన ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపర్చుకొనడానికి ఉపయోగించాలి.

"మాకు సంబంధించినంతవరకు ఇరుగు పొరుగు దేశాలతో పట్నంబంధాలతో, మా దేశ ప్రజల ప్రయోజనాలకు నిర్మాణాత్మక విధానాలు అనుసరిస్తూ దక్షిణ ఆసియా దేశాలతో కలసిమెలసి జీవించడానికి అవసరమైన శాంతి వాతావరణాన్ని ప్రారంభించే కృషిలో పాలుపడతాము."

"ఈ విషయంలో మేము విఫలమైతే చరిత్ర మమ్మల్ని క్షమించదేమో" అని ఆయన అన్నారు.

అవిశ్వాసం, పైమనస్తాపాలతో సంకుచితమైన ప్రపంచంలో శాంతి స్థాపనకు దక్షిణ ఆసియాలో నెలకొల్పినట్లయితే ఇతర దేశాలకు మార్గదర్శకం కాగలదని ముజిబుర్ రహమాన్ అన్నారు.

"ప్రపంచ శాంతి సాధనకు మన రెండు దేశాలు అమూల్యంగా తోడ్పడగలవని ఆసియాలో" తనకెట్టి సంశయం లేదని అన్నారు.

తొలుత ప్రధాని ఇందిర ప్రసంగిస్తూ భారతదేశ పునర్నిర్మాణానికి భారత ప్రజలు కూడా పోరాడుతున్నారని అన్నారు.

ఒక దేశానికి విజయమైన పంచన ఆ దేశ ప్రజలేనని, దేశం బలం ఆ దేశ ప్రజల విశ్వాస శక్తిపై ఆధారపడి వుంటుందని అన్నారు.

కార్మిక సంఘాల జాతీయ మండలి ఏర్పాటు

మూడు కేంద్ర కార్మిక సంఘాల అంగీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— కార్మిక సంఘాల జాతీయ మండలిని ఏర్పాటు చేయడానికి మూడు కేంద్ర కార్మిక సంఘాల నాయకులు నేడు అంగీకరించారు.

సి.ఐ.టి.యు.సి. ఎఐటి.యు.సి. హెచ్.ఎమ్.ఎస్. నాయకులు ఈ విషయమై సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చారు

మధ్యప్రదేశ్ 13 మంది మాజీ మంత్రులకు టిక్కెట్లు నిరాకరణ

భోపాల్, ఫిబ్రవరి 6 — మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ తుక్లా మంత్రివర్గంలోని 33 మంది మంత్రులలోను 13 మందికి కాంగ్రెసు టిక్కెట్లు లభించలేదు.

అసెంబ్లీ ఎన్నికలలో పోటీకి టిక్కెట్టు లభించని వారిలో అదుగుడు క్యాబినెట్ మంత్రులు, అయిదుగురు స్టేట్ మంత్రులు, ఒక ఉప మంత్రి వున్నారు.

స్పీకర్ శ్రీ కె. పి. పాండే, డిప్యూటీ స్పీకర్ శ్రీ రామకిశోర్ శుక్లాకు కూడా పార్టీ టిక్కెట్టు లభించలేదు.

అమృతా ఫిలిమ్స్ 'చెల్లెలి కాపురం'పై వ్యాసరచన పోటీలు

సి. హెచ్. నాగమణికి ప్రథమ బహుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 6— నటీనటులను ఎన్నుకొని వారికనుగుణంగా నేడు కథలను వ్రాయడం జరుగుతున్నదని, కాము మాత్రం కథను బట్టి నటీనటులను ఎన్నుకొనడం జరిగిందని నిర్మాత శ్రీ బాలయ్య "చెల్లెలికాపురం" చిత్రంపై వ్యాసరచన పోటీల బహుమతి ప్రదాన సభకు అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.

"చెల్లెలికాపురం" తమ స్వంత చిత్రమయినా ఆ కథలో తమకు సరియైన పాత్ర లేనందున కాము నటించడం జరుగలేదని అన్నారు. నిర్మించే చిత్రాలు ప్రజాదాయాన్యానికి ఉత్తమ సందేశాన్ని అందజేసేవిగా వుండాలని, ఆ ఆశయంతోనే "చెల్లెలి కాపురం" చిత్రీకరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఇకముందు కూడా ఉన్నతాదర్శాలుకల, ఉత్తమ విలువలకల చిత్రాలను తీయడానికి కాము ప్రయత్నించగలమని ఆయన అన్నారు.

సినిమాలలో నటించాలనే అభిలాష ప్రతి వారికి కలుగుతున్నదని, అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకొనకుండా మాత్రం చిత్ర రంగం కి రావద్దని హితవు చెప్పారు.

"చెల్లెలి కాపురం" చిత్రంపై వ్యాసరచన పోటీలను నిర్వహించిన విజయవాడ ఫిలిమ్‌ఫాన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావుకు శ్రీ ఫిలిమ్స్, నవయుగ ఫిలిమ్స్ జనరల్ మేనేజర్ శ్రీ కాట్రగడ్డ సర్వయ్య ప్రభృతులకు తమ కృతజ్ఞతలను వెలిబుచ్చారు.

శ్రీ కాట్రగడ్డ సర్వయ్య మాట్లాడుతూ, 1971 సంవత్సరంలో 80 చిత్రాలు నిర్మితం అయ్యాయని, వాటిలో 'చెల్లెలి కాపురం' ఒక ఉత్తమమయిన చిత్రమని అన్నారు.

దాసు రైకర్ శ్రీ సమన్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ వ్యక్తిత్వాన్ని అభ్యసించే వారు ఒక లక్ష్యంతో వ్యవహరించాలని అన్నారు.

విజయవాడ ఫిలింఫాన్స్ అసోసియేషన్ తరపున శ్రీమతి తుర్లపాటి కృష్ణకుమారి మాట్లాడుతూ, వ్యాస రచన పోటీలకు 25 వేల మంది పాల్గొన్నారని అన్నారు.

శ్రీ బాలయ్య తీసినచిత్రాన్ని ప్రశంసించారు.

అనంతరం నిర్మాత బాలయ్య సమక్షంలో శాస్త్రీయ నృత్య సంగీత పోటీలను నిర్వహించారు. అనంతరం శ్రీబాలయ్య బహుమతి ప్రదానం చేశారు.

శాస్త్రీయ నృత్య,సంగీత పోటీలను విజయవాడ, ఫిలింఫాన్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పల్లాటి రామకృష్ణ నిర్వహించారు. పోటీలలో పదిమంది పాల్గొన్నారు.

ప్రథమ బహుమతి: కుమారి మొగిలిశెట్టి సుమ. ద్వితీయ బహుమతి: ఎస్. జమునా రాణి. తృతీయ బహుమతి: ఎం. ఎస్. హరిప్రియ. కన్సోలేషన్ బహుమతి: పి. భవాని

వ్యాసరచన పోటీలు: ప్రథమ బహుమతి: సి. హెచ్. నాగమణి (రాజమండ్రి) ద్వితీయ బహుమతి: కె. జి. శంకర్, (ఒంగోలు) తృతీయ బహుమతి టి. వెంకట్రామయ్య

పోటీలకు శ్రీ సమన్ కృష్ణమూర్తి, శ్రీమతి తుర్లపాటి కృష్ణకుమారి వ్యాసకర్తలుగా వ్యవహరించారు.

తొలుత విజయవాడ ఫిలింఫాన్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జె. ఎస్. టి. కాయ స్వాగతం చెప్పారు. సభానంతరం శ్రీ ఫిలిమ్స్ మేనేజర్ శ్రీ చంద్రహాస్యాం వందన సమర్పణ చేశారు.

కలకత్తా, ఫిబ్రవరి 7 — ఇండోనేసియా ప్రెసిడెంట్ సుహార్తో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిజీ, పిలిప్పీన్సులలో పర్యటన జరిపే సమిత్రం విన్న ఇక్కడి నుంచి జకార్తాకు వెళ్ళినట్లు అధికార వార్తా సంస్థ "అంటారా" ప్రకటించింది.

ప్రజలకు పాక్ పరిపాలకులుచెప్పిన మాటలు అసత్యాలు

ముజిబ్ వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 6 — కడచిన రెండు దశాబ్దాలలో పాకిస్తాన్ ప్రభుత్వం తన ప్రజలకు మూడు విషయాలు మాత్రమే నూరి పోసింది బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్ రహమాన్ నేడిక్కడ అన్నారు.

"ఇస్లాంమతం ప్రమాదంలో పడింది" అని, "కాశ్మీర్ మనది"నని, "హిందుస్థాన్ మన శత్రువు" అని పేర్కొన్నారు. తన ప్రజలకు బోధించినట్లు ఆయన వివరించారు.

ఆకలిగొన్న ప్రజలకు తిండి, కట్టుకొనడానికి వస్త్రాలు ఇవ్వడానికి పాక్ పరిపాలకులు ఎన్నడూ ప్రయత్నించలేదని వ్యంగ్యం చేశారు.

"వారి అడుగుజాడలలో నడవకుండడానికి నిశ్చయించాను కనుక, హిందూస్థానును ఎందుకు శత్రుదేశంగా పరిగణించాలని ప్రశ్నించినందుకు వారు నన్ను బాధలకు గురి చేశారు" అని ముజిబుర్ రహమాన్ అన్నారు.

ఇండియాలో పొగాకు ఉత్పత్తి

ప్రపంచంలో తృతీయ స్థానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— పొగాకు ఉత్పత్తిలో ప్రపంచం ఇండియాకు తృతీయ స్థానం. ప్రథమ, ద్వితీయ స్థానాలు అమెరికా, చైనాలకు లభించాయి.

ఇండియా సంవత్సరానికి 58 కోట్ల రూపాయిలు విలువచేసే 40 కోట్ల కిలోగ్రాముల పొగాకు ఇండియాలో ఉత్పత్తి అవుతుంది.

దేశంలో మొత్తం వాణ్ణ లక్షం 33 వేల హెక్టారులలో పొగాకు పండుతున్నది.

ఇండియాలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రథమ స్థానం. దేశంలోపండే పొగాకులో సూటికి 95 వంతులు ఆంధ్రప్రదేశ్‌లో పండుతుంది.

ప్రపంచంలో 50 దేశాలకు పైగా ఇండియా పొగాకు ఎగుమతి అవుతుంది.

1971 మొదటి సగం నెలలో పొగాకు ఉత్పత్తి వల్ల ఇండియాకు 37 కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం లభించింది.

విశ్వబ్రాహ్మణ మహాసభ ద్వితీయ సమ్మేళనం

హైదరాబాద్, ఫిబ్రవరి 7— ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ మహాసభ ద్వితీయ సమ్మేళనం శ్రీ ఎర్రోజు మాధవాచారి అధ్యక్షతన గత గురువారంనాడు జరిగింది.

పర్యాటక మంత్రి శ్రీ జె. వెంకట్రావు, శాసనసభ్యుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాబూజీ సభ నుద్దేశించి ప్రసంగించారు.

రాష్ట్రం నలుమూలలనుంచి సుమారు 450 మంది ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

కోనసీమలో బస్సు కార్మికుల సమ్మె విరమణ

అమలాపురం, ఫిబ్రవరి 7— కోనసీమలో గత కొంచెం రోజులుగా సమ్మె చేస్తున్న పైవేటు మోటారు బస్ కార్మికులు నిన్నటి ఉదయంనుంచి తిరిగి పనిలో ప్రవేశించారు. ఉదయం నుంచి కోనసీమలోని అన్ని బస్ రూట్లు పునః ప్రారంభమయ్యాయి.

పాయకరావుపేటలో సహకార బ్యాంకి గ్రామీణ శాఖ

విశాఖ కలెక్టరుచే ప్రారంభోత్సవం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 7— విశాఖపట్నం తూర్పు గోదావరి జిల్లాల సరిహద్దులలోని పాయకరావు పేటలో ఏర్పాటైన విశాఖ జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి గ్రామీణశాఖను విశాఖపట్నం జిల్లా కలెక్టరు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

విశాఖజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ప్రాంతంలోని అతి పెద్ద సుగర్ ఫ్యాక్టరీలకు మూడు, అంతకంటే తక్కువ పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేస్తున్నది. ఆ బ్యాంకి విశాఖపట్టణం జిల్లాలోని శాంతిలో ఏర్పాటయిన మరొక సహకార సుగర్ ఫ్యాక్టరీకి ఆర్థిక సహాయం చేస్తున్నది.

ఈ సహకార సుగర్ ఫ్యాక్టరీలో బాటాలు అమ్మడం చేయగోరు రైతులకు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి మధ్య తరహా ఋణాలు మంజూరు చేస్తుందని బ్యాంకి కార్యదర్శి చెప్పారు.

బొగ్గుగని కప్పుకూలి కార్మికుని దుర్మరణం

కొత్తగూడెం, ఫిబ్రవరి 7— సింగరేణి బొగ్గుగనులలో పనిచేస్తున్న శ్రీ ఎ. రాములు అనే కార్మికుడు విన్న ప్రమాదవశాత్తు కప్పు విరిగి పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స జరిగినా ప్రయోజనం లేక నేడు మరణించాడు.

రాశిఫలం

8-2-1972 మంగళవారం

1893 శక మాసం 19

రాహుకాలం: పాయంత్రం 3.0 నుంచి 4.30 గంటల వరకు.

దుర్ముహూర్తం: పగలు 8.55 నుంచి 9.41 వు. దు. రాత్రి 10.43 నుంచి 11.29.

వర్జ్యం: మధ్యాహ్నం 3.15 నుంచి 5.0 గంటలవరకు.

నవమి పూర్తి, అమావాస్య పగలు 1.8 తదుపరి శేష దీర్ఘ యోగ పగలుగాన పగ 1.8 తదుపరి మాత్రులకు, అధికారులకు కొనియాడుటకు శుభం.

ఇవ్వదిన ఫలం; ఈనాడు జన్మించిన వారు కాస్త. పాదాలకు రోగాలు పొందుతారు. వృత్తిలో ప్రముఖ స్థానాన్ని ఆశ్రయించండి. తెలియని అంశాలను తెలుసుకుంటూ మాట్లాడకండి. సంఘంలోపాటు మాట్లాడుట గ్రహించండి

మేషరాశి: దైవిక కార్యాలను చేపట్టండి ఆరోగ్యం విషయమై శ్రద్ధవహించండి. ప్రేమ కలాపాలు విజయాన్ని పొందిస్తాయి. బంధు మిత్రులను కలవండి. శుభవార్తలను వినండి. అనందంతో కాలం గడపండి.

వృషభం: దైవిక కార్యాలను సాధించండి. నూతన కార్యాలను చేపట్టకండి. స్త్రీ సంబంధమైన వివాదాలలో అపవాదులు ఎదుర్కండి. అధికారులను కలవండి. నూతన దార్యతలను చేపట్టకండి. సామాన్య దినం.

మిధునం: పేదలకు సహకారం పొందండి. అధికారులను, పెద్దలను కలసి విజయం ప్రతి పనిలను పొందండి. కఠినంగా మాట్లాడి నష్టపడకండి. ధనలోపం లేకపోవి ఖర్చులను పెంచకండి.

కటకం: మనస్సు దుస్సహాలకు లోనుకావియకండి. వ్యర్థకార్యాలు కూడా మిమ్మల్ను బాధిస్తుంటాయి గురుబలం వున్నది. వృద్ధులతో వివాదపడకండి. దైవిక కార్యాలలో విజయం పొందుతుంది.

సింహం: పోటీతనం తగ్గించండి. కొరవతో ప్రతి పనిలో ప్రవేశించండి. స్త్రీలు, మిత్రులు సహకారం చేస్తారు. ప్రేమ కలాపాలలో విజయం పొందండి. ఉత్సాహంతో గడపండి.

కన్య: మిత్రులతో జాగ్రత్తగా మెలగండి. స్త్రీల సహకారం అధికం అధికారులను కలవండి. ఆరోగ్యం గురించి శ్రద్ధచూపండి. ఋణబాధ, శత్రుబాధ పొందుతుంది.

తుల: సామాన్యదినం. దైవిక కార్యాలను చేపట్టండి. కుటుంబంలో సుఖసంతోషాలు అధికం. అధికారులను కలవండి. కాని కఠినంగా మాట్లాడకండి. ఆరోగ్యం గురించి శ్రద్ధచూపండి.

వృశ్చికం: వ్యవహారాలలో శ్రద్ధచూపండి కుటుంబంలో సుఖసంతోషాలు పొందుతారు వృద్ధులతో వివాదపడకండి. ప్రయాణాలు చేయండి. మనస్సు విశ్రాంతి చేయండి.

ధనస్సు: విశ్రాంతి గ్రహించండి. ఆలస్యపడకండి ఎక్కువ కార్యతలను పైన వేసుకొనకండి. సంఘంలో గౌరవానికి యత్నించండి స్త్రీలతో, మిత్రులతో వివాదపడకండి.

మకరం: రసాయనం కొన్ని పనులలో మాత్రమే విజయం. అధికారులను కలవండి. శత్రువులను తనపెట్టిమెంగండి, కఠినంగా మాట్లాడకండి, స్త్రీ వివాదాల పెంచకండి.

కుంభం: దైవిక కార్యాలను చేపట్టండి. నూతన కార్యతలు చేపట్టకండి. అధికారులను, పెద్దలను ఉపయోగ కలవండి. కఠినంగా మాట్లాడకండి.

మీనం: సామాన్యదినం, దైవిక కార్యాలను చేపట్టండి. పేదలకులతో వృద్ధులతో వివాద పడకండి, పనిళ్ళాంతికి యత్నించండి. ప్రయాణాలు చేయండి.

—చల్లావారు

వెయ్యి ఆయుధాలు స్వాధీనం

ఢాకా సమీపంలోని బీహార్ కాలనీలో

ఢాకా, ఫిబ్రవరి 6— ఢాకా పరిసరాలలోని బీహార్‌లో నివసించే మిర్పూర్ ప్రాంతంలో బంగ్లాదేశ్ భద్రతాదళం వారం రోజులుగా జరిపిన సోదాలలో రహస్యంగా దాచిన వెయ్యి ఆయుధాలను స్వాధీనపరచుకొన్నారు.

ఈ సందర్భంగా అరుగురు పాకిస్తానీ పైనికులను కూడా అరెస్టు చేశారు. ఈ పాకిస్తానీ పైనికులు ఇక్కడ తలదాచుకొన్నారు

బంగ్లాదేశ్ కరెన్సీ

ఢాకా, ఫిబ్రవరి 6— బంగ్లాదేశ్ తన కరెన్సీపై షేక్ ముజిబుర్ రహమాన్ ఫొటో వుంటుంది.

మరికొన్ని నోట్లపై బెంగాల్ పెద్దపులి ఫొటో, మరికొన్నింటిపై బంగ్లాదేశ్‌లోని ప్రకృతి రమణీయతకు సంబంధించిన దృశ్యాలు వుంటాయని బంగ్లాదేశ్ బ్యాంకి గవర్నరు తెలిపారు.

రూపాయి, పది రూపాయలు, వంద రూపాయల నోట్లను ముద్రిస్తారు.

పోటీకి రాజస్థాన్ శాసనసభ స్పీకర్ నిర్ణయం

జైపూర్, ఫిబ్రవరి 6— రాజస్థాన్ రేపటి 13 మంది అధ్యక్షుల స్థానాలకు ప్రక్క విధానసభ స్పీకర్ శ్రీ విరధజసింగ్ అధ్యక్షతన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీపడుతానని నేడు ఒప్పించుకొన్నారు.

మైసూరులో కొత్త కాంగ్రెసు కార్యకర్తల రాజీనామా

అభ్యర్థుల నిర్ణయ విధానంపట్ల నిరసన

బెంగుళూరు, ఫిబ్రవరి 6— మైసూరు అసెంబ్లీకి కొత్త కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయంతో పెక్కు ప్రాంతాలలో ప్రముఖులనేకమంది పార్టీకి రాజీనామా యిచ్చారు.

హాసన్, మంగుళూరు, మండ్యా కాపూడు తదితరాలలో పెక్కుమంది పార్టీ కార్యకర్తలు నేడు రాజీనామా చేశారు.

మరియూ అసెంబ్లీ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ రామకృష్ణనీ కూడా రాజీనామా చేశారు. పార్టీ పోటీలకు మాత్రాలను అమ్మకం చేయడం లేదని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నదని ఆయన తన రాజీనామా లేఖలో ఆరోపించారు.

శ్రీ దేవరాజ్ ఉర్స్ విజ్ఞప్తి

పార్టీ ప్రయోజనాలరీత్యా స్వార్థప్రయోజనాలకు ప్రాధాన్యం యివ్వరాదని సైనూరు అధ్యక్షులు శ్రీ దేవరాజ్ ఉర్స్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఇండిపెండెంట్లుగా పోటీచేస్తే తిరిగి ఎప్పుడూ పార్టీలోకి తీసుకోవడం జరగదని ఆయన హెచ్చరించారు.

యంగ్ టర్క్స్

కాంగ్రెసులో "యంగ్‌టర్క్స్" గ్రూపులకు అధికార కాంగ్రెసు అభ్యర్థులకు రేపటి 13 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించనున్నారు. మొత్తం 40 మంది అభ్యర్థులు పోటీ చేయుటకు యంగ్‌టర్క్స్ కన్వీనర్ శ్రీ జి. కె. మధ్యలు ప్రకటించారు.

దక్షిణ మధ్య రైల్వే టెండరు నోటీసు

నెం. B/W. 132/I/1/72-73

1-4-72 నుంచి 31-3-73 వరకుగల కాలంలో "ప్రోగుపడే కళ్ళ" సైజుకు తక్కువగావుండే కోల్‌యార్డ్ మరియు సిండర్స్ కొనుగోలుచేయుటకు మరియు తీసివేయుటకు సీలుచేసిన టెండర్లు విడివిడిగా దిగువ వంతకమందారులచే 4.3.72 తేదీ గంట 15.00లు వరకు తీసుకోబడును.

సెక్షన్	ఎక్స్‌టెంట్	సుమారు విలువ	ఎర్నెస్టు మనీ
I	గూడూరు(మినహాయింపుతో)నుంచి ఉంటపాడు (మినహాయింపుతో) వరకు	రు. 25000	రు. 4,000
II	ఉంటపాడు (కలుపుకొని) నుంచి చుండూరు (మినహాయింపుతో) వరకు	53,000	4,000
III	చుండూరు (కలుపుకొని) నుంచి కృష్ణా కెనాల్ (మినహాయింపుతో) వరకు; గుంటూరు (మినహాయింపుతో) రేపల్లె (కలుపుకొని) వరకు; చుండూరు నుంచి పేదెంద్ల వరకు (కార్టలైను)	39,000	4 000
IV	విజయవాడ ట్రాఫిక్ & లోకో యార్డు	43 000	4 000
V	విజయవాడ (మినహాయింపుతో) నుంచి కాదేవల్లిగూడెం (కలుపుకొని) వరకు	25,000	4,000
VI	విజయవాడ (మినహాయింపుతో) నుంచి మచిలీపట్నం పోర్టు (కలుపుకొని) విదివాడ (మినహాయింపుతో) నుంచి నర్సాపురం (కలుపుకొని) వరకు; గుడివాడ (కలుపుకొని) నుంచి భీమవరం (కలుపుకొని) వరకు; విజయవాడ (మినహాయింపుతో) నుంచి రామవరప్పాడు గేటు వరకు	22 000	4 000
VII	కాదేవల్లిగూడెం (మినహాయింపుతో) నుంచి రాజమండ్రి (కలుపుకొని) వరకు	24,000	4 000
VIII	రాజమండ్రి (మినహాయింపుతో) నుంచి దువ్వాడ (కలుపుకొని) వరకు; సామర్లకోట (కలుపుకొని) కాకినాడ పోర్టు (కలుపుకొని) వరకు	21,000	4 000
IX	దొనకొండ (కలుపుకొని) నుంచి గుంటూరు (మినహాయింపుతో) వరకు అయితే 671/5 కి. మీ. వద్ద వంపు హౌస్ కలుపుకొని	17 000	2,000
X	బొల్లాపల్లి (మినహాయింపుతో) నుంచి నంద్యాల (మినహాయింపుతో) వరకు	7,000	2,000
XI	నంద్యాల (కలుపుకొని) నుంచి ప్రొద్దుటూరు (మినహాయింపుతో) వరకు	13,000	2,000
XII	గుంటూరు బి. జి. & ఎం. జి. (కలుపుకొని) నుంచి కృష్ణా కెనాల్ / కాదేవల్లి B.G & M.G (కలుపుకొని)వరకు గుంటూరు (కలుపుకొని)నుంచి మాచర్ల (కలుపుకొని) వరకు గుడిపూడి హాల్ట్ నుంచి చీరాల హాల్ట్‌వరకు మినహాయింపుతో	37,000	4,000
XIII	గుడిపూడి హాల్టు (కలుపుకొని) నుంచి చీరాల హాలు (కలుపుకొని) (ఎన్నెండు అయిటములు మాత్రమే)	5,000	2,000

టెండరు ఫారములు ఇచ్చుటకు ఆఖరు తేదీ	2-3-1972 గం. 17.00 లు
టెండర్లు వెల్లడించుటకు ఆఖరు తేదీ	3-3-1972 గం. 15.00 లు
టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ	4-3-1972 గం. 15.00 లు
టెండర్లు తెరుచుటకు తేదీ మరియు కాలం	4-3-1972 గం. 15.30 లు

టెండరు ఫారములకుగాను రు. 5/- లు 1 డివిజనల్ కాషియర్, సి. విజయవాడ లేదా దక్షిణ మధ్యరైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకైనా చెల్లించి, పొందిన నగదు రశీదు దాఖలుచేసి టెండరు ఫారములు (మన్నుకొనుటకు వీలులేనివి) దిగువ సంతకముదారునుండి పొందవచ్చును. ఎట్టి పరిస్థితిలోను టెండరు ఫారములు ఐదు వాయసుచేయుటకు ఇతర వివరములు, నిబంధనలు, షరతులు వగైరా టెండరు ఫారములో చూడవచ్చును.

నోటు: 23-2-1972 తేదీ తర్వాత టెండరు ఫారములు పోస్టుద్వారా పంపబడవు.

డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్)

Pub 481/71 72 విజయవాడ

బాల సాహిత్యములో 17 వ జాతీయ బహుమతి పోటీలు

5-14 సంవత్సరములు వయస్సు గ్రూపుకు సంబంధించిన పిల్లలకు వచ్చిన పుస్తకములు/వ్రాత ప్రతులు బాలసాహిత్యములో 17 వ జాతీయ బహుమతి పోటీలకుగాను రచయితల/ప్రచురణకర్తలనుండి కోరబడుచున్నవి.

బహుమతులు: ప్రతి పుస్తకము/వ్రాతప్రతి ఒక్కొక్కదానికి రు.1,000/-లు

మొత్తము 15 బహుమతులు. హిందీ, తెలుగు, మరియు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, కాశ్మీరీ, మళయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, సింధీ, తమిళం తెలుగు మరియు ఉర్దూ ఒక్కొక్కటి. బహుమతి పొందిన పుస్తకాలలో చిత్రములు వేసిన అంశ(ల)కు ఒకటి లేదా రెండు అవార్డులు యివ్వబడును.

అర్హత: గత రెండు కాలెండరు సంవత్సరములు (1970-1971) లలో ప్రచురణకాబడిన పుస్తకములు మాత్రమే అర్హము పాఠ్యపుస్తకములు అంగీకరించబడవు. అనువాదము, తిరిగి వ్రాసినవి. యితరములుండుట సంక్షిప్తము చేయుటనవి. కాపీరైటు హక్కుదారులనుండి సరియైన అంగీకార స్వరములేకుండా అంగీకరించబడవు లోగడ బాలసాహిత్య బహుమతి పోటీలలో బాలలుచేసిన ఎంట్రీలు అంగీకరించబడవు. రాష్ట్రీయ ప్రభుత్వము లేదా భారత ప్రభుత్వము లేదా ప్రభుత్వ కాంక్షల విధి పథకముచే నడుపబడు అర్హత లేకపోతే లేదా అంతర్జాతీయ పోటీలలో బహుమతి పొందిన పుస్తకము అంగీకరించబడదు.

ఎంట్రీ ఫీజు: ఒక్కొక్క పుస్తకము/వ్రాత ప్రతి రచయితకు రు. 3/-. ప్రచురణకర్త రు. 5/- చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసరుకు చెల్లింపు అయ్యేలా పోస్టల్ ఆర్డర్లు. చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్, ఎన్. సి. ఇ. ఆర్. టి NIE కాంపస్ శ్రీ అరవింద మార్గ్, న్యూఢిల్లీ-16 కు పంపాలి.

క్లోజింగ్ తేదీ:— 25-3-1972.

పోటీలకు సంబంధించిన వివరములు, నిబంధనలు, హెడ్ డిపార్టుమెంటు ఆఫ్ టెక్స్ బుక్స్ NIE కాంపస్, శ్రీ అరవింద మార్గ్, న్యూఢిల్లీ-16 నుండి పొందవచ్చును

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చి అండ్ ట్రెయినింగ్, శ్రీ అరవింద మార్గ్, న్యూఢిల్లీ-16. (avp-780 (13) 71

నోటిఫైడ్ ఏరియా కమిటీ, కొత్తగూడెం

Roc. No. A1/28/71 Dated 4-2-1972

నోటిఫికేషన్

పబ్లిక్ సహకారము కొరకు యిందుమూలముగా తెలియపరచునది- ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టం 1965 యొక్క సెక్షన్ 84 క్రింద, 16.11.1971 తేదీన నోటిఫైడ్ ఏరియా కమిటీచే చేయబడ్డ సవరణలు 19 రిజ్యూనిమ్ ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టము 1965 యొక్క సెక్షన్ 85 (4) లో తెలుపబడిన 84 క

కోస్తా జిల్లాలలో 86 శాతం గ్రామాలకు రేడియో సెట్లు

ఏర్పాటు చేసినట్టు అధికారి వెల్లడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 7—

ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు కోస్తా జిల్లాలకు చెందిన గ్రామ పంచాయతీలలో 86 శాతానికిపైగా కమ్యూనిటీ రేడియో సెట్లు ఏర్పాటైనట్టు ఉత్తర డివిజన్ రేడియో ఇంజినీరు శ్రీ ఎన్. ఆర్. కృష్ణారావు తెలియచేశారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని 8,912 గ్రామ పంచాయతీలలో 5,194 పంచాయతీలలో కమ్యూనిటీ రేడియో సెట్లు వున్నట్టు ఆయన పేర్కొన్నాడు.

రేడియో సెట్లు పొందిన పంచాయతీల జాబితాలో కృష్ణా జిల్లా ప్రథమ స్థానం ఆక్రమించిందని, కృష్ణా జిల్లాలో ఇంకా మూడు పంచాయతీలకు రేడియో సెట్లు ఇవ్వవలసి వున్నదని శ్రీ కృష్ణారావు చెప్పాడు.

పశ్చిమ గోదావరి జిల్లాలో 17 పంచాయతీలకు, తూర్పు గోదావరిలో 13 పంచాయతీలకు, గుంటూరు జిల్లాలో 88 పంచాయతీలకు, విశాఖ జిల్లాలో 281 పంచాయతీలకు శ్రీకాకుళం జిల్లాలో 375 పంచాయతీలకు రేడియో సెట్లు పరవరా చేయవలసివున్నదని, ఇవి ఈ సంవత్సరం ప్రారంభంలో తమకు అందుబాటులో వున్న లెక్కల వివరాలని ఆయన తెలిపాడు.

1965-66 సంవత్సరంలో 5300 కమ్యూనిటీ రేడియో సెట్లు గ్రామాలలో విడియోగంలోకి వచ్చాయని, గత సంవత్సరం అంతకు పిటి సంఖ్య 6820కి పెరిగిందని, ఒక రేడియో సెట్టుకన్నా ఎక్కువ సెట్లులేని కొన్ని గ్రామాలు కూడా వున్నాయని శ్రీఎస్. ఆర్. కృష్ణారావు తెలిపాడు.

292 గ్రామ పంచాయతీలు, ఇతర సంస్థలు రేడియో సెట్ల మూల్యాన్ని చెల్లించడం జరిగింది. వాటికి రేడియో సెట్లు పరవరా చేయవలసివున్నదని ఆయన చెప్పాడు.

ఈ గ్రామాలకు న్యూయార్క్ విస్తమ్ కమ్యూనిటీ రేడియో సెట్లను ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పాడు.

గ్రామాలలోని రేడియో సెట్లలో మూడు వంతులు మెయిన్సుపై పనిచేస్తున్నాయని, మిగతావి డ్రై బ్యాటరీ సెట్లుగాను, ట్రాన్సిస్టర్ల పనిచేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

గిరిజనులకు కొత్త సహాయ పథకం

గిరిజనులు వడ్డీ వ్యాపార వాణిజ్య వంసలను ఏర్పాటుచేసుకొనడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వారికి కొత్తరకం సహాయ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద గిరిజనులకు వడ్డీ లేకుండా వెయ్యిరూపాయల మేరకు ఋణసౌకర్యం కల్పించడం జరుగుతుంది. ఈ ఋణం మొత్తాన్ని తర్వాత వడ్డీగా మార్చడం జరుగుతుంది.

గిరిజనులు పింగాణి వస్తువులు, ఆహార ధాన్యాలు, హోటల్, వస్త్రాల వ్యాపారాలు నిర్వహించుకోడానికి, టైలరింగ్, సైకిల్ షాపులు, ఫ్లోర్ మిల్లు, వడ్రంగం దుకాణం, పాన్, బీడీ, మెడికల్ షాపు, కిరాణాలు మొదలైన పెట్టుకొనడానికి ఈ ఋణాలు వ్యక్తి వూచీకత్తుపై ఇస్తారు. ఈ పథకం కింద వారు ఒకరిద్దరి స్థితిపరుడు హామీని తెచ్చుకోవలసివుంటుంది.

ఒక సంవత్సరం గడచిన తర్వాత ఈ అప్పు మొత్తాలను వడ్డీగా మార్చడం జరుగుతుంది.

వ్యవసాయ కూలీల పరిస్థితుల పరిశీలనకు సమన్వయ సంఘం

వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులను పరిశీలించి, వాటిని మెరుగుపర్చడానికి తీసుకోవలసిన చర్యల గురించి తగు సూచనలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర హోం సెక్రటరీ అధ్యక్షతన ఎనిమిది మంది అధికార సభ్యులు గల ఒక సమన్వయ సంఘాన్ని నియమించింది.

పెద్దాపురం, ఫిబ్రవరి 7— స్థానిక మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ ముప్పన రామారావు విన్న ఇక్కడ పెద్దాపురం నియోజకవర్గం కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. పెక్కుమంది ప్రముఖులు ఉపన్యసించారు.

విజయవాడ మాంటిసోరి హైస్కూలు వార్షికోత్సవ సందర్భంలో డి.పి.ఐ. శ్రీరామచంద్రన్‌కు ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ స్వాగతం చెప్పినప్పటి దృశ్యం

కొండవీటి వాగు త్రవ్వకంపని

లక్ష 70 వేలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, ఫిబ్రవరి 7— నీరుకొండ గుండి ఎర్రబాలెంవరకు కొండవీటివాగు త్రవ్వకానికి ప్రభుత్వం ఏడు లక్షల రూపాయల వ్యయంకాగల పథకాన్ని తయారు చేసింది.

గుంటూరు జిల్లా కలెక్టరు లక్ష 70 వేలను ప్రస్తుతం మంజూరు చేశారు.

వాగు త్రవ్వకానికి అవసరమయిన రు. 60 వేలు ఖరీదుచేసే యంత్రాలను ఉచితంగా ఇవ్వడానికి నీరుకొండ గ్రామీణులు తమ సంసిద్ధతను మొన్న గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ జయధారత రెడికి వ్యక్తం చేశారు.

ఎర్రబాలెం పొరిమేరలో ఇంజనీర్లతో, ఆర్.డి.ఓ. శ్రీ జార్జవరావు, సమితి అధ్యక్షులు శ్రీ గజ్జల గంగాధరరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ నాళ్ళ రామకృష్ణయ్యతో కలెక్టరు శ్రీ జయధారతరెడ్డి ప్రస్తుత వాగును పరిశీలించారు.

సభలు - సమావేశాలు

విజయవాడ, ఫిబ్రవరి 7 — "కళా ప్రపూర్ణ" శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులకు ఇక్కడి రామమోహన గ్రంథాలయంలో తొమ్మిదవతేదీ సాయంత్రం 4.30 గంటలకు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షతన సన్మానం జరుగుతుంది. పెక్కుమంది ప్రముఖులు ఉపన్యసిస్తారు.

గ్రంథాలయోద్యమవ్యాప్తికి శ్రీ అయ్యంకి చేసిన కృషి

విజయవాడ సన్మాన సభలో ప్రస్తుతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 7— 'గ్రంథాలయ పితామహ' 'పద్మశ్రీ' అయ్యంకి వెంకట రమణయ్యకు విన్న పాయంత్రం ఇక్కడ విజయవాడ పబ్లిక్ గ్రంథాలయ సంఘం సాదర అభ్యుదయ వైదిక తరపున ఘన సన్మానం జరిగింది.

ఈ సందర్భంలో న్యూయేజ్‌లోని వాణీ నికేతన్ ఆవరణలో జరిగిన అభినందన సభను ఆచార్య ఎన్. జి. రంగా అధ్యక్షత వహిస్తూ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య దేశంలో గ్రంథాలయ ఉద్యమ వ్యాప్తికి చేసిన కృషిని ప్రస్తావించి, ఆయన సేవలను ప్రజలు ఎనాడో గుర్తించి ఆయనను ఉచిత రీతిని సత్కరించడం జరిగిందన్నారు.

శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య విశిష్ట రాస్యత నిర్మూలనకు దోహదంచేసే గ్రంథాలయ ఉద్యమానికి చేసే సేవలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొనడానికి యింత కాలం పట్టిందని, ఆయనకు ఈ విషయమను 20 సంవత్సరాలకు ముందే యిచ్చి వుంటే ఇలాంటి సేవాతత్పరులు మరి కొందరు వెలుగులోకి (మూడుకు) వచ్చి వుండేవారని అన్నారు.

శ్రీ అయ్యంకి నిరహంకారి గ్రంథాలయ ఉద్యమం ప్రజలలో గొప్ప రాజకీయ చైతన్యాన్ని తీసుకొనివచ్చిందని, అన్ని ప్రజోపయోగాలకు జీవనాడిగా నిలనిల్లిందని, దీనివల్ల ప్రభావితులైన వారిలో తాను ఒకరమని ఆయన చెప్పాడు. సభాధ్యక్షుడు శ్రీ రంగా శ్రీ వెంకటరమణయ్య కార్యదీక్షను ప్రస్తావించి, ఆయనకు అభినందనలు తెలిపారు.

ఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యకు విజయవాడ పబ్లిక్ గ్రంథాలయ సంఘం, అభ్యుదయ వైదిక తరపున ఘనసన్మాన పత్రం సమర్పించారు. సభాధ్యక్షులు ఆచార్య ఎన్. జి. రంగా సన్మాన సంఘం తరపున కాశ్మీర్ శాలువతో సత్కరించి, కవిరాజు విరచిత భగద్గీత గ్రంథాన్ని బహూకరించారు.

తర్వాత చిల్డ్రన్స్ మాంటిసోరి హైస్కూలు ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వమ్మ మాట్లాడుతూ, శ్రీ అయ్యంకిలాంటి ప్రముఖులు వుండడంవల్లనే జాతి ప్రభావితమైనదని అన్నారు. ఆయనతో తాము జరిపిన తొలి సంభాషణ గురించి ప్రస్తావించి, వీరికి పద్మశ్రీ బిరుదు ఇవ్వడంవల్ల దాని విలువ మరింత పెరుగుతుందని అన్నారు. శ్రీ పాతూరి నాగభూషణం శ్రీ అయ్యంకితో తమకుగల సన్నిహిత పరిచయానుభవాలను ప్రస్తావించారు. శ్రీ లంకా చిరంజీవిరావు (విజయ ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్) శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య నెలకొల్పిన "సరస్వతీ పాఠ్యాలయం" లక్ష్యాలు ఆశయాలను ప్రస్తావించి గ్రంథాలయ ఉద్యమం విరహిత్వాన్ని నిర్మూలన ఉద్యమాలు వీటి అంతర్భాగాలేనన్నారు. శ్రీ పెద్ద వెంకట సుబ్బయ్య శ్రీ అయ్యంకి వివిధ రంగాలలో చేసిన సేవలను వివరిస్తూ, ఆయనకు జాతీయత ఉద్యమంతోను సహకార ఉద్యమంతోను సన్నిహితసంబంధాలు వుండే వన్నారు.

శ్రీ అయ్యంకి పద్మశ్రీ బిరుదు యిచ్చారన్న రేడియో వార్త తమకు ఎంతో ఆనందాన్ని చేకూర్చిందని శ్రీ వెంకట సుబ్బయ్య దెప్పారు. కవిసమ్రాట్ పైడిపాటి సుబ్బరాయశాస్త్రి, శ్రీ పేటబాపయ్య, "యోగాసనరత్న" యిన్నీల్ విస్తారు. శ్రీ దిగవల్లి శేషగిరిరావు, శ్రీమతి పరిపూర్ణ (మహిళా సంక్షేమ కార్యకారిణి), శ్రీ వాడవల్లి మురహరిరావు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య సేవా తత్పరతలు, కార్యదీక్షను ప్రస్తావించి, ఆయనకు అభినందనలను తెలిపారు.

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య తమకు ఇచ్చిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమకు రాష్ట్రపతి బహూకరించిన పద్మశ్రీ బిరుదు ఉద్యమాలలో తమతో కలసి పనిచేసిన కార్యకర్తలకు, ఉద్యమాల నిర్వాహణకు చేయూతనిచ్చిన వారికి చెందుతుందని. తాను నిమిత్త మాత్రుడనని, వీరందరి సహాయ సహకారాలు లేకపోతే తాము ఈ ఉద్యమాలను జయప్రదంగా నిర్వహించి వుండేవారమువారమని అన్నారు. తాము గ్రంథాలయ ఉద్యమ వ్యాప్తికిచేసిన కృషిని, సాధించిన ఫలితాలను వివరించారు. తమ కృషికి సహకరించిన ప్రముఖులు స్వర్గీయ సూరి నరసింహం, స్వర్గీయ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, దాసు త్రివిక్రమరావు, స్వర్గీయ శంకర వెంకట్రామయ్య (వల్లభులు ప్రోత్సాహాన్ని సంస్మరించారు. తమకు జ్ఞాన భిక్షపెట్టిన మచిలీపట్నం త్రిమూర్తులు డాక్టర్ పట్టాభి, ముట్నూరు కృష్ణారావు, కోవెల్ల హనుమంతరావులతో తమకు గల సన్నిహిత పరిచయాను భవాలను ప్రస్తావించి, వారికి నివాళులు అర్పించారు.

తొలుత వడ్లమాని గ్రంథాలయ సంఘ అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు ముఖ్య అతిథులకు సభికులకు స్వాగతం చెప్పారు.

వివిధ సంస్థల ప్రతినిధులు, వ్యక్తులు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్యను, సభాధ్యక్షులు ఆచార్య ఎన్. జి. రంగాను పుష్పమాలాలంకృతులను చేశారు.

అభ్యుదయవైదిక అధ్యక్షులు శ్రీ ఆర్. ఎన్. రాములు వందన సమర్పణచేస్తూ పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్యకు ఈ నెల 12 వ తేదీన కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ తరపున, 19 వ తేదీన శ్రీ రామమోహన గ్రంథాలయ సంస్థ తరపున సన్మానించడం జరుగుతుందని, ఆ తర్వాత తెనాలి, అనకాపల్లి పట్టణాలలోని గ్రంథాలయ సంస్థల తరపున సన్మానాలు జరుగుతాయని తెలియచేశారు.

బాలాయిపల్లెలో రహదారికి ప్రారంభోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 7— వెంకటగిరి తాలూకా బాలాయిపల్లె గ్రామస్థులు హరిజనులు రాకపోకల పొలాలకు అనుకూలంగా బాలాయిపల్లె నుంచి హరిజనవాడకు నూతనంగా నిర్మించిన "రహదారి" ఇటీవల బాలాయిపల్లె పంచాయతీ సర్పంచ్ శ్రీ ఆర్. వెంకటయ్యచౌదరి ప్రారంభోత్సవం చేశారు.

"నత్తకాలపు నత్తయ్య" నిర్మాత శ్రీ టి. వి. కె. ప్రసాద్ చౌదరి తేనీటివిందు చేశారు.

కాకినాడలో శ్రీ దువ్వూరికి సన్మానం

కాకినాడ, ఫిబ్రవరి 7— స్థానిక సాహిత్యం హరి అధ్యర్యాన మొన్న శ్రీ దువ్వూరి వెంకటరమణశాస్త్రికి సన్మానం జరిగింది. సభకు అధ్యక్షత వహించిన శ్రీ మానే శ్రీ భాష్యం అప్పలాచార్యులు, శ్రీ వెంకట రమణశాస్త్రి మహా వైయాకరణుల కోవకు చెందినవారని అన్నాడు.

ఏ. ఆర్. ప్రభుత్వ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ రామకృష్ణ భరద్వాజ ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రిగారు అపర్యుదేకులు వ్యాకరణాన్ని తేలికగా అందరికీ అర్థమయ్యేటట్టు బోధించేశక్తి ఆయనకున్నది. ఆయన వ్యాకరణపాఠం వింటూనే ఒక నవలా, కథో, వింటున్న అనందం కలుగుతుంది. అని అన్నాడు.

ఆంధ్ర కళాధ్యక్షులు శ్రీ ఎస్. వెంకటస్వామి నిన్నయపూరి హృదయ భావాలను అర్థంచేసికొని శ్రీ శాస్త్రి తమ 'రామజీయం' గ్రంథంద్వారా తెలుగువారికి తెలియచెప్పారని, ఆయన శిష్యులై వుండటం తమకు గర్వకారణమని చెప్పాడు.

స్థానిక ఎం. ఎస్. ఎస్. ధారి టి స్ హైస్కూలు ఆంధ్రోపాధ్యాయులు శ్రీ దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి వ్యక్తిగా శ్రీ వెంకటరమణ శాస్త్రి పొన్నత్యాన్ని ప్రస్తుతించారు.

సాహిత్య లహరిలోపాటు రోబోర్క్లబ్బు, లయన్స్ క్లబ్బు, జూనియరు ఛాంబరు ఆంధ్ర సాహిత్య పరిషత్తు, సాహితి మిత్రబృందం, శ్రీ పైడా వంశీకృష్ణ కళాశాల, ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు మొదలైన అనేకసంస్థలు శ్రీ శాస్త్రికి సన్మాన పత్రాలు సమర్పించి దుశ్శాలువతో సత్కరించాయి తొలుత సాహిత్యలహరి అధ్యక్షులు శ్రీ కానకిశాని స్వాగతం పలికారు.

శ్రీ వెంకటరమణశాస్త్రి తమ సమాధానంలో యువకవులకు సలహా చెబుతూ "వర్ణన, రచనలో పాటే పాగితే మంచిది. అంటే కథాకథనంలో అంతర్లీనంగా వర్ణన వుండాలి. అలాకాక వర్ణనకోసం వర్ణన చేయడంవల్ల రచన దెబ్బతింటుంది. ఈ పైపద్దతిలో రచన సాగడంవల్ల కళా ప్రపూర్ణ దయానిధి, తత్కర్త శ్రీ సింగరి సూరనకే తెలుగు సాహిత్యంలో ఒక విశిష్టస్థానం లభించింది." అన్నాడు.

శ్రీ కందుకూరి చినరామచంద్రమూర్తి వందన సమర్పణతో ఈ సన్మానసభ విజయవంతంగా ముగిసినది.

విజయవాడలో నాటికల పోటీలు

వచ్చే నెల 24,25,26 వ తేదీలలో నిర్వహణ

విజయవాడ, ఫిబ్రవరి 7— ఇటీవల ఇక్కడి కృష్ణలంక యూత్ ఫ్రెండ్స్ క్లబ్ వార్షికోత్సవ సమావేశం ప్రెసిడెంట్ శ్రీ చింతలపూడి వెంకటరత్నయ్య అధ్యక్షతన జరిగినది.

యూత్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యాన "యూత్ ఫ్రెండ్స్ కళావారిత్తు పేట వచ్చే నెల 24, 25, 26 వ తేదీలలో మూడు రోజులపాటు విజయవాడ పబ్లిక్‌స్థాయిలో "నాటికల పోటీలను నిర్వహించడానికి కళా వారిత్తు సభ్యులను ఎన్నుకొన్నారు.

యూత్ ఫ్రెండ్స్ కళావారిత్తు కార్యనిర్వాహకవర్గం సర్వశ్రీ గోపాలుని కృష్ణమూర్తి, ఎం. ఎల్. నరసింహారావు, కె. లక్ష్మణరావు, పి.హెచ్. వెంకటరత్నయ్య, నందమూరి బాబూరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, మటా మహంతారావు, చింతలపూడి కాయిదాబు, పి. జగన్మోహనరావు.

బాలాయిపల్లెలో రహదారికి ప్రారంభోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 7— వెంకటగిరి తాలూకా బాలాయిపల్లె గ్రామస్థులు హరిజనులు రాకపోకల పొలాలకు అనుకూలంగా బాలాయిపల్లె నుంచి హరిజనవాడకు నూతనంగా నిర్మించిన "రహదారి" ఇటీవల బాలాయిపల్లె పంచాయతీ సర్పంచ్ శ్రీ ఆర్. వెంకటయ్యచౌదరి ప్రారంభోత్సవం చేశారు.

"నత్తకాలపు నత్తయ్య" నిర్మాత శ్రీ టి. వి. కె. ప్రసాద్ చౌదరి తేనీటివిందు చేశారు.

విశాఖ రేవు పరిసర ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు

రాష్ట్ర ప్రభుత్వంచే రొమ్మిది లక్షలు మంజూరు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7— విశాఖపట్నం రేవు ప్రాంతానికి ఆనుకొని వున్న 800 హెక్టార్ల భూమిని పరిశ్రమల ఏర్పాటుకు వినియోగించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తూ, ఈ భూమిని స్వాధీనంచేసుకొని పాటుగా వికసింపచేయడానికి సుమారు 9 లక్షల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది.

ఈ భూమిని స్వాధీనం చేసుకునే కార్యక్రమం వచ్చే నెలాఖరుకు పూర్తి అవుతుంది. భూమి స్వాధీనం కార్యక్రమం అమలుకోసం ప్రభుత్వం మంజూరుచేసిన రొమ్మిది లక్షల రూపాయలలో అయిదు లక్షల రూపాయల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. మిగతా మొత్తాన్ని భూమిని మరమ్మతులుచేసి పాటుగా వికసింపచేయడానికి వినియోగిస్తారు. విశాఖపట్నం రేవు చుట్టుప్రక్కల వున్న ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధిచేయడం జరుగుతుంది.

విశాఖపట్నంలో ఆటోనగర్ ఏర్పాటు

ప్రభుత్వానికి జిల్లా కలెక్టరు సిఫారసు

విశాఖపట్నం, జనవరి 7— విశాఖపట్నంలో ఒక ఆటోనగర్, ప్రయివేట్ రంగానికి చెందిన మరొక పరిశ్రమల ఎస్టేట్ ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టరు సిఫారసు చేసినట్టు రాష్ట్ర పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎల్. నరసింహారావు విన్న ఇక్కడ చెప్పాడు.

ఈ రెండు ప్రాజెక్టులు గుజరాత్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతంలో ఏర్పాటు అవుతాయని, ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపాడు.

జిల్లాలో విస్తృత ప్యారీలనుంచి రాయితీ ప్రత్యేక కార్యక్రమాన్ని ఒక సహకారసంస్థకు అప్పగించడం జరుగుతుందని దీనివల్ల ప్రాంతంలోని పన్నులైతులకు వ్యవసాయ కూలీలకు ప్రయోజనం చేకూరుతుందని శ్రీ నరసింహారావు చెప్పాడు. ఈ క్యారీ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రయివేటు రంగానికి చెందిన వ్యక్తులు, సంస్థలు ఇంతవరకు నిర్వహిస్తుండేవని ఆయన అన్నాడు.

గన్నవరంలో ఆటలపోటీలు

గన్నవరం, ఫిబ్రవరి 7— కృష్ణాజిల్లా గ్రిగ్ పుట్‌బాల్, బాస్కెట్ బాల్ గేమ్సు ఇక్కడి పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగాయి.

బాస్కెట్‌బాల్: విన్నదు: సూ జి వీడు హైస్కూలు విద్యార్థులు.

పుట్‌బాల్ విన్నదు: గన్నవరం హైస్కూలు

ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. వి. జంగయ్యరావు అధ్యక్షత వహించారు. శ్రీదేవయ్య, శ్రీటి. ఎ వన్ము ప్రభృతులు మాట్లాడారు.

జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు ముగింపు

కొటాయం, ఫిబ్రవరి 7— అంతర్రాష్ట్ర జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు ముగింపురోజున 100 మీటర్ల పరుగు పందెంలో గిహోకు చెందిన శ్రీ ఎ. డి. రామస్వామి 10.5 సెకండ్ల వ్యవధిలో గెలుపొంది, కొత్తరికార్డును స్థాపించాడు.

కేరళకుచెందిన శ్రీ అబ్జల్ అలీన్ 10.6 సెకండ్లలో అధిగమించి రెండవ స్థానంలో వచ్చాడు. ఇంతవరకు పుణేవచ్చిన రికార్డు ఇదే.

మైసూరుకు చెందిన బిర్యాల 400 మీటర్ల పోటీని 60.6 సెకండ్లలో గెలుపొందాడు.

మైసూరుకు 16 బంగారు పతకాలు

ఈ పోటీలలో మైసూరుకు ఎక్కువ సంఖ్యలో బంగారు పతకాలు లభించాయి. కేరళకు 16 బంగారు పతకాలు లభించగా మైసూరు 19 బంగారు పతకాలు పొందింది.

పతకాల వివరాలు

పదవ అంతర్ రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో వివిధ రాష్ట్రాలకు లభించిన పతకాల వివరాలు:

రాష్ట్రం	బంగారు	రజత	కాంస్య
మైసూరు	19	5	8
కేరళ	16	14	12
పంజాబు	15	11	11
ఒరిస్సా	10	3	6
పశ్చిమబెంగాల్	7	8	10
బీహార్	6	8	6
రాజస్థాన్	4	12	6
తమిళనాడు	4	5	8
ఉత్తరప్రదేశ్	3	3	3
మహారాష్ట్ర	2	6	7
త్రిపుర	2	1	0
హర్యానా	1	5	2
ఆంధ్రప్రదేశ్	1	4	4
గుజరాత్	1	2	0
ఢిల్లీ	1	0	1
మధ్యప్రదేశ్	0	0	1

శ్రీ హీరాలాల్ దాస్‌కు డబుల్ క్రౌన్

గుంటూరు, ఫిబ్రవరి 7— నరకొండవ ఓపెన్ ఏటీ చెస్సిన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేడు కడకట్టకు చెందిన హీరాలాల్ దాస్ నింగిల్సులోను, డబుల్సులోను విజయం పొంది డబుల్ క్రౌన్ సాధించాడు.

పశ్చిమగోదావరి పాయింట్లు పొందడానికి విపరీతంగా క్రమించాడు కాని చివరికి ఓడిపోయాడు.

గోపాలరాయలో కలసి డబుల్సు పోటీలో హీరాలాల్ దాస్, సత్యనారాయణ, రామకృష్ణలను ఓడించాడు.

శ్రీమతి అరుణా జయధారరెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. శ్రీ వి. కె. వి. రామశాస్త్రి లౌకిక అతిథులను ఆహ్వానించారు. శ్రీ యం. సీతారామారావు వందన సమర్పణ చేశారు. రన్‌రంగ్ జ్యూట్ మిల్సు వారు బహుమతులను విరాళంగా ఇచ్చారు. శేఖర్ సోదరులు తదితర శ్రీధరావులను శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ సి. వి. యస్. రెడ్డి ప్రత్యేక బహుమతులను ఇచ్చారు.

ఆంధ్ర యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7— ఆంధ్ర విశ్వవిద్యాలయం 1971 డిసెంబరులో నిర్వహించి ఈ క్రింది పరీక్షల ఫలితాలు.

బి.ఇ. IV
ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు: 517 75 78 80 85 90 92 94 95 97 99 600 01 21 24 30.

థీరీ

అకౌంటెన్సీ, బిజినెస్ ప్రాక్టీస్: 572 84 86 88 96 619 28 27.

మాథమెటిక్స్ VII: 572 81 84 86 88 610 36 44.ఎ 46

ఎలక్ట్రికల్ మెషినరీ I: 572 81 84 86 88 602 03 05 06 09 11 నుంచి 14 17 19 26 27 37 38 39 42 44 44.ఎ నుంచి 50

అప్లయిడ్ ఎలక్ట్రికల్-I: 572 86 88 602 12.ఎ 44.ఎ.

ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్-I: 572 81 84 86 88 96 602 05 10 26 27.

ఎలక్ట్రికల్ మెజర్‌మెంట్స్: 581 84 86 88 96 602 03.ఎ 09 17 18.ఎ 19 26 27 36 37 38 44 47 50.

ఎలక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ మెటీరియల్స్: 572 611 12.ఎ 15 16 26 27 44.ఎ 47 50.

పైప్‌లైన్ సూపర్వీ, వంప్స్: 572 84 86 88 96 603 04 05 07 09 11 12 12.ఎ 14 26 37 41 43 44 44.ఎ 47 50.

ప్రాక్టికల్స్

పైప్‌లైన్ సూపర్వీ, వంప్స్: 572 81 84 86 88 96 619 27.

ఎలక్ట్రికల్ మెషినరీ: 572 81 84 86 88 96 608 17.ఎ 18 19 26 27 38 582 87.ఎ 93 97.ఎ 605.ఎ 18.ఎ 25 31.ఎ 48.ఎ నంబర్ల పరీక్షలు తర్వాత ప్రకటిస్తారు.

బి. ఎ. ఎం. ఎస్.
(మొదటి సంవత్సరం)

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు: లేరు.

సంస్కృతం: 11 15 17 18.

ఆయుర్వేద ఇతిహాస: 5 8 10 12 16

పదార్థ విజ్ఞానం మరియు తంత్రయుక్తి 1 3 4 5 7 8 9 10 11 12 13 14 16 18 20.

లౌకిక, రహస్య శాస్త్రాలు: 2 3 4 5 6 9 11 12 14 15 16 20.

ఓండిపిగా విజ్ఞాన, జంతుశాస్త్ర: 3 5 6 11 12 15 16 19.

బి. టెక్. IV
(కెమికల్ ఇంజనీరింగ్)

పూర్తి పరీక్ష: 87 89 91 94 95 96 97 100 02 03 04 05.

88 98 101 నెంబర్లుగల అభ్యర్థులు "థెర్మోడైనమిక్స్" మినహా మిగిలిన అన్ని సబ్జెక్టులలో కృతార్థులయ్యారు.

108 109 110 111 నెంబర్లుగల అభ్యర్థులు థెర్మోడైనమిక్స్‌లో ఉత్తీర్ణులయ్యారు.

86 90 99 112 నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షలను తరువాత ప్రకటిస్తారు.

బి. టెక్ V
(కెమికల్ ఇంజనీరింగ్)
డిగ్రీ పరీక్షి

ప్రథమ శ్రేణి: ఎవరూ లేరు.

ద్వితీయ శ్రేణి: 117 18 20.ఎ 21 22 23 24 25 26 27 28 29 30 31 33.

111 నెంబరుగల అభ్యర్థి (1) ఇన్‌సెంటివ్‌సను (2) మార్కెటిక్స్ - VIII మినహా మిగిలిన అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణుడయ్యాడు.

యం. డి. డిగ్రీ పరీక్ష

అప్లైడ్, గైనకాలజీ: 9 12 14 26 27.ఎ 31 35 38 39

రష్యన్ భాష, లిటరేచర్‌లో జూనియర్ డిప్లొమా

ప్రథమ శ్రేణి: 95 97 101 05 12 14

ద్వితీయ శ్రేణి: 94 102 21

తృతీయ శ్రేణి 93 98 104 06 07 09 11 18

ఎం, టెక్. (కెమికల్ ఇంజనీరింగ్) డిగ్రీ

వాలేదు. ఫిబ్రవరి 7— 1971 ఫిబ్రవరి నెలలో రిజిష్టరు నెంబరు 5తో పరీక్షలో ఉత్తీర్ణుడైన అభ్యర్థి సమర్పించిన థీసిస్‌ను అంగీకరించి ఆంధ్ర యూనివర్శిటీవారు ఆ అభ్యర్థి కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎం. టెక్. డిగ్రీని ప్రథమశ్రేణిలో పొందినట్టు ప్రకటిస్తున్నారు.

ఆకాశవాణి

బుధవారం, ఫిబ్రవరి — 9

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6.04 భక్తిరంజని, 6.55 దేశభక్తి గీతాలు, 7.15 రామవరపు సుబ్బారావు: వీణ, 8.20 హైదరాబాద్ ఎ వరె, మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు, 1.10 పసిడి వంట -, 1.30 మహిళా సమాజం, 2.10 రామవరపు సుబ్బారావు: వీణ, సా॥ 5.30 దర్శపురి రామమూర్తి, 6.15 లలిత సంగీతం: వి సుస్వర, 6.30 జానపద గేయాలు, 6.45 వెలుగుబాట 7.15 వంట సీసాలు - ప్రసంగం: టి. మరికాట్టనరావు, 7.45 జయమంగళి (నాటిక) రచన: బి.ఎస్. హనుమంతరావు, యు రాధాకృష్ణశర్మ, 8.30 యువవాణి, 9.15 అభిమాన కళలో ఎస్. 9.30 నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ టాక్స్, 9.45 ప్రాదేశిక సుగం సంగీత్, 10.00 ధర్మపురి రామమూర్తి.

హైదరాబాద్-ఎ (405.4 మీ)

ఉ॥ 6.10 భక్తిరంజని, 6.45 వాద్య సంగీతం, 7.15 కుంకలకుంట షేక్‌లాల్ సాహెబ్: నాదస్వరం, 7.45 నగరవాణి, 8.20 పాకాల సావిత్రిదేవి. మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు, 1.10 పాకాల సావిత్రి దేవ



సంపూర్ణ ఆరోగ్యం పొందండి

స్త్రీయు వద్దకు శత్రు చికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు నెక్స్ట్ పెషలిస్టును సంప్రదించండి. (20 సంవత్సరాల అనుభవం)

డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిష్టర్డు) వీరపము నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకొని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.

సంప్రదించు వేళలు ఉ॥ 8.00 నుండి 1.00 గంట సా॥ 4.00 నుండి రాత్రి 8.30 వరకు

రాయ్ మెడికల్ హాల్

ప్రాంచి ఆఫీసు మొదటి అంతస్తు, గాంధీనగరం. (అలంకార్ టాకీస్ ఎదుట) విజయవాడ-3.

హెడ్ ఆఫీసు: మొదటి అంతస్తు, పెయింట్ మేరీ రోడ్ (మనోహర టాకీస్ వద్ద) సికింద్రాబాద్ (ఫోన్: 72184).

అక్క అమాయకురాలు
చెల్లి అల్లరిపిల్ల!
ఈ అక్కా చెల్లెళ్ళ జీవితాలను
సరిదిద్దిన బుల్లోడి కథ!

చలం సమర్పించు శ్రీరమణ చిత్రం

బువ్వమ్మ బుల్లోడు

జోషిలిస్

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక చదవండి

"ఇల్లు కట్టిచూడు" అంటారు పెద్దలు. అది డబ్బుతో కూడిన పని! ఒక పట్టణంలో కొన్ని లక్షల జనాభావుంటే, అందులో కొద్దిమేల మందికే స్వంత యిల్లు! ఆ అదృష్టవంతుల్లో మీరొకరు కావడానికి జీవిత బీమా సంస్థ స్కీము తారకమంత్రం! ఎలాగంటారా? మీరు కాపురముండే నిమిత్తం కొత్త యిల్లు కట్టుకున్నా, కొనుక్కున్నా, పరపమైన వడ్డీకి పరకమైన మొత్తాన్ని అప్పుగా ఇస్తుంది. సొమ్ము ఏర్పాటైతే, స్వంత యిల్లు కలకాదు, నిజం!

పరతులా? చాలా తేలిక! స్వంత జాగా అంటూ ఉండాలి. ఇల్లు కట్టబడి ప్రారంభించడానికైతేనేమి, ఆ సందర్భంగా కొని అర్పుల నిమిత్తమైతేనేమి, కొంచెంగా మీ పెట్టుబడి ఉండాలి. మిగతా కట్టుబడికి కావలసిన సొమ్ము అప్పుగా తీసుకోండి. ఆ సొమ్ముకు తగినంతగా జీవితబీమా పాలసీలు ఉంటే చాలు! మీకు స్వంత యిల్లు కలకాదు, నిజం!

స్వంత ఇంట్లో సంతోషంగా ఉంటూ అప్పు తీర్చేయండి!

మిగతా వివరాలా? శ్రమ అనుకోకండి. మీకు దగ్గరలో ఉన్న జీవితబీమా సంస్థ కార్యాలయంలో వాకబు చేయండి!

జీవితబీమాను మించినది మరియేదియులేదు!

BP-LIC-13/71

రాజస్థాన్‌లో ఏ రాజకీయపక్షం అసెంబ్లీ స్థానాలకు పోటీచేయని పరిస్థితి

తిరిగి పదవిని కోరబోవున్న పరతుపై బీహార్‌లో మాజీ కాంగ్రెసు మంత్రులందరికి పార్టీ టిక్కెట్లు

జైపూరు ఫిబ్రవరి 7— రాజస్థాన్‌లో ఏ ఒక రాజకీయ పక్షం అసెంబ్లీ ఎన్నికలలో మొత్తం 184 స్థానాలకు పోటీచేయడం లేదు. కొత్త కాంగ్రెసు పార్టీ 179 స్థానాలకు పోటీచేస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీతో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకొన్న పలితంగా ఆ పార్టీ పోటీ లేకుండా అయింది. సీట్లను విడిచిపెట్టడానికి కాంగ్రెసు పార్టీ అంగీకరించింది.

స్వతంత్ర, జనసంఘం చెరి 150 స్థానాలకు పోటీచేయడానికి సంకల్పించాయి. సంస్థా కాంగ్రెసు, సోషలిస్టుపార్టీ చెరి 50 స్థానాలకు పోటీచేస్తున్నాయి. మార్క్సిస్టు పార్టీ దాదాపు 55 స్థానాలకు అభ్యర్థులను నిలబెడుతున్నది.

కాంగ్రెసు పార్టీ తన అభ్యర్థుల అందరి పేర్లను ప్రకటించగా, మిగిలిన పార్టీలు ఇంకా తమ అభ్యర్థుల జాబితాలను పూర్తిగా విడుదల చేయలేదు.

మొన్నటివరకు 141 నియోజకవర్గాలలో మొత్తం 321 నామినేషన్లు దాఖలయ్యాయి.

బీహార్‌లో మాజీ కాంగ్రెసు మంత్రు లందరికి తిరిగి సీటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— బీహార్‌లో శ్రీలా పస్వాసీ మిశ్రమ మంత్రివర్గంలో సభ్యులుగా వున్న మొత్తం 18 మంది కాంగ్రెసు మంత్రులకు తిరిగి ఎన్నికలలో పోటీచేయడానికి వచ్చే మార్చిలో మంత్రి పదవిని కోరబోవున్న పరతుపై టిక్కెట్లు ఇవ్వాలని కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం నిశ్చయించింది.

సీనియర్ కాంగ్రెసు నాయకులకు, బీహార్‌లోని వివిధ వర్గాల నాయకులకు మధ్య విన్నటి రోజున జరిగిన చర్చల పలితంగా అసెంబ్లీలోని మొత్తం 318 స్థానాలలో 247 నియోజకవర్గాలకు పార్టీ అభ్యర్థులను నిర్ణయించడం పూర్తి అయింది.

ఎరు స్థానాలకు ఇంకా అభ్యర్థులను నిర్ణయించవలసి వుంది. కమ్యూనిస్టు పార్టీకి 50, ప్రజా సోషలిస్టు పార్టీకి 14 స్థానాలు విడిచిపెట్టారు.

కాంగ్రెసు టిక్కెట్ పొందిన ప్రముఖుల నాయకులలో శ్రీయుతులు దరోగా ప్రసాద్‌రాయ్, శ్రీమతి రామదులారీ సిన్హా, కేదార్ పాండే, రామ్‌లఖన్ సింగ్ యాదవ్ (వీరందరు మాజీ మంత్రులు) మహామాయా ప్రసాద్ సిన్హాలు వున్నారు.

శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా ఎస్.పి.డి. మొదటి ముఖ్యమంత్రి. ఈయన కొంత కాలంక్రితం పి. కె. డి. నుంచి రాజీనామా చేశారు.

ఇటీవల కాంగ్రెసుపార్టీలో చేరిన మరొక మాజీ పి. కె. డి. సభ్యుడు శ్రీ శంకర్ దయాళ్ సింగ్‌కు కూడా కాంగ్రెసు టిక్కెట్ లభించింది.

మార్చితో రాష్ట్రపతి పాలనం గడువు పూర్తికాకపోయిన, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయదలచిన ప్రముఖ మోమిన్ నాయకుడు శ్రీ అబ్దుల్ గఫూర్ అన్సారీకి కూడా కాంగ్రెసుపార్టీ టిక్కెట్ ఇచ్చాయి. పార్టీ టిక్కెట్ లభించినవారిలో 80 మంది పాత సభ్యులు. బీహార్ రాజకీయాలలో పంచాయతీ పూర్వకంగా ప్రముఖపాత్రవహిస్తున్న కులాలలో ఏ ఒక్క దానికి పూర్తి మెజారిటీ స్థానాలు లభించలేదు.

అయితే, శ్రీరామ్ లఖన్ సింగ్ యాదవ్ నాయకత్వం వహిస్తున్న వర్గం మినహాగా, తక్కిన అన్ని ప్రముఖ వర్గాలు ప్రస్తుతం విదేశీ వాణిజ్య మంత్రి శ్రీ లలిత్ నారాయణ్ మిశ్రాకు పక్షపాతంగా వున్నట్లు పార్టీ వర్గాలు తెలియజేశాయి.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో మార్పు రాకపోతే పార్టీ అభ్యర్థులలో అధిక సంఖ్యాకులు తగిన సమయంలో కలిగివున్న శ్రీ మిశ్రాను తప్పక బలపరచగలరని భావిస్తున్నారు.

లోకసభకు దర్భాంగానుంచి జరిగిన ఉప ఎన్నికలో శ్రీ యాదవ్ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి శ్రీ మిశ్రాకు వ్యతిరేకంగా పనిచేసినట్లు కేంద్ర నాయకత్వానికి పెక్కు ఫిర్యాదులు వచ్చాయి.

శ్రీ యాదవ్ వ్యతిరేకంగా పనిచేయడం వల్లనే శ్రీ మిశ్రాకు యాదవేతరులలో చాలా తక్కువ శాతం మాత్రమే వచ్చినట్టు కొందరు సభ్యులు తెలియజేశారు.

బీహార్‌లో 200 నామినేషన్‌లు

బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో మొన్నటి వరకు సుమారు 200 నామినేషన్లు దాఖలయ్యాయి.

పాత కాంగ్రెసు, జనసంఘం, సోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టు పార్టీ, స్వతంత్రులు ఇప్పటికి నామినేషన్లు వేసినవారిలో హెచ్చుగా వున్నారు.

పాత కాంగ్రెసు పార్టీ మొత్తం 177 స్థానాలకు పోటీ పెడుతున్నది.

ప్రముఖ హిందీ నవలా రచయిత పోటీ

ప్రముఖ హిందీ నవలారచయిత శ్రీ ఫణీశ్వర్‌నాథ్ రేణు పూర్ణియా జిల్లాలోని ఫోర్బ్స్‌గంజ్ నియోజకవర్గం నుంచి బీహార్ అసెంబ్లీకి పోటీ చేయడానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిన్న తన నామినేషన్ దాఖలు చేశారు.

బీహార్‌లో 52 స్థానాలకు కమ్యూనిస్టు అభ్యర్థులు

బీహార్ కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేయడానికి 52 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరికొందరు అభ్యర్థులను కూడా నిలబెట్టనున్నట్లు పార్టీ తెలియజేసింది.

జమాల్‌పూర్ నుంచి శ్రీరామ బలక్ సింగ్, లఖనామంచి శ్రీ ప్రమాజ్‌లాల్ యాదవ్ మినహాగా రద్దుఅయిన అసెంబ్లీలో పార్టీ సభ్యులుగా వున్నవారందరికి తిరిగి టిక్కెట్లు ఇచ్చారు.

జనసంఘం అభ్యర్థులు

బీహార్ జనసంఘం నిన్న 47 అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ అభ్యర్థుల రెండవ జాబితాను ప్రకటించింది. దాంతో జనసంఘం అభ్యర్థుల సంఖ్య 235 కు పెరిగింది.

తమ పార్టీ మొత్తం 300 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయాలనుకున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ జె. పి. యాదవ్ తెలియజేశారు.

డాక్టర్ ఎస్.సి. దేశాయ్ ఇండిపెండెంట్‌గా పోటీ

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 7— అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను నిర్ణయించిన నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరికొందరు అభ్యర్థులను కూడా నిలబెట్టనున్నట్లు పార్టీ తెలియజేసింది.

జమాల్‌పూర్ నుంచి శ్రీరామ బలక్ సింగ్, లఖనామంచి శ్రీ ప్రమాజ్‌లాల్ యాదవ్ మినహాగా రద్దుఅయిన అసెంబ్లీలో పార్టీ సభ్యులుగా వున్నవారందరికి తిరిగి టిక్కెట్లు ఇచ్చారు.

జనసంఘం అభ్యర్థులు

బీహార్ జనసంఘం నిన్న 47 అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ అభ్యర్థుల రెండవ జాబితాను ప్రకటించింది. దాంతో జనసంఘం అభ్యర్థుల సంఖ్య 235 కు పెరిగింది.

తమ పార్టీ మొత్తం 300 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయాలనుకున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ జె. పి. యాదవ్ తెలియజేశారు.

డాక్టర్ ఎస్.సి. దేశాయ్ ఇండిపెండెంట్‌గా పోటీ

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 7— అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను నిర్ణయించిన తీరు వల్ల కలవరపడి కాంగ్రెసు నుంచి రాజీనామా చేసిన డాక్టర్ సోషలాయ్ ఏ దేశాయ్ నగరంలోని పూరు నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేయడానికి నిశ్చయించుకున్నారు.

కుకా మంత్రివర్గంలో మరొక సభ్యునికి సీటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— మధ్యప్రదేశ్‌లో కుకా మంత్రివర్గంలో సభ్యుడుగా వున్న శ్రీ చిత్రకాంత్ జైస్వాల్ తిరిగి అసెంబ్లీకి పోటీచేయడానికి పార్టీ టిక్కెట్టు ఇవ్వడానికి కేంద్ర సంఘం నిశ్చయించింది.

కొత్తగా విన్న 38 అసెంబ్లీ స్థానాలకు పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. బిలాస్‌పూర్ నియోజకవర్గంనుంచి డాక్టర్ శ్రీధర్ మిశ్రా పోటీచేస్తారు.

శ్రీ గంగారామ్‌రావల్ పోటి

అఖిల భారత గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ గంగారామ్ రావల్ తన సొంత నియోజకవర్గమైన పీలూరు నుంచి అసెంబ్లీకి పోటీచేస్తున్నారు.

పదవీచ్యుత అసెంబ్లీకి అధ్యక్షుడు నియోజకవర్గంనుంచి జరగనున్న ఉపఎన్నికకు కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా శ్రీ పి. పి. పురుషోత్తంరెడ్డియార్ నియమితులైనారు.

"అధికార కాంగ్రెస్ పార్టీ విధానాలు వట్టిబూటకం"

మైసూరు పాతకాంగ్రెసు ప్రణాళికలో విమర్శ

రాష్ట్రానికి మరింత స్వతంత్ర ప్రతిపత్తి కావాలని, పోరాడనున్నట్లు వివరణ

గుల్బర్గా, ఫిబ్రవరి 7— మైసూరు ప్రదేశ్ పాతకాంగ్రెసు కమిటి విడుదలచేసిన ఎన్నికల ప్రణాళికలో కొత్త కాంగ్రెసు విధానాలలో అవకతవకలున్నవని, పేదరికం నిర్మూలించాలన్న వినాదం వట్టి బూటకమని విమర్శించారు.

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదం లను, మైసూరు, ఆంధ్ర, తమిళనాడు నదీ జలాల వివాదంలను కేంద్రం పరిష్కరించాలని అన్యాయాన్ని ప్రణాళికలో వివరించారు.

ఆలిండియా రేడియో, టెలివిజన్‌లను స్వతంత్రమైన కార్పొరేషన్లకు అప్పగించాలని కూడా కోరారు. వీటిని ప్రభుత్వం స్వప్రయోజనాల కొరకు దుర్వినియోగంచేసే అవకాశం వున్నదని పేర్కొన్నారు.

శ్రీ వీరేంద్ర పాటిల్ నాయకత్వాన మైసూరులో కొనసాగిన పాత కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. పది ఎకరాలలోపు రైతులపై భూమి శిస్తు రద్దుచేయాలని, హరిజనులకు ప్రభుత్వ భూముల పంపిణీ నిమిత్తం కమిటీలను నియమించాలని చేసిన నిర్ణయాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

ఈ ప్రణాళికను ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు శ్రీ వీరేంద్రపాటిల్ విడుదల చేశారు.

రాష్ట్రాలకు మరింత స్వతంత్ర ప్రతిపత్తికోసం పోరాటం

తమ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాలకు మరింత స్వతంత్ర ప్రతిపత్తి కోసం పోరాడగలదని ప్రణాళికలో హామీ ఇచ్చారు.

కేంద్రం ప్రదర్శిస్తున్న భేదభావం, పక్షపాతి ప్రేమకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించగలమని చెప్పారు

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కనీస వేతనాలను 150 రూపాయలకు పెంచగలమని చెప్పారు.

భూ సంస్కరణం అమలుకు పంచాయితీ ప్రాథమిక లాంఛనాలను సంవత్సరంలో పూర్తిచేయగలమని, తక్కువ ఆదాయం గలవారి పిల్లలకు పట్టభద్రుల స్థాయివరకు ఉచిత విద్యాబోధనకు అవకాశం కల్పించగలమని హామీఇచ్చారు.

పార్టి అభ్యర్థులు

బీదర్ జిల్లాలోని హల్సూర్ నియోజకవర్గాన్ని రిపబ్లికన్ పార్టీకి, గుల్బర్గా జిల్లాలోని యాదగిరి గురుమిట్కల్ నియోజకవర్గాలను లోకసేవక్ సంఘానికి వదలిపెట్టాలని నిర్ణయించినట్లు శ్రీవీరేంద్రపాటిల్ ప్రకటించారు.

గుల్బర్గాజిల్లాలోని షహాపూర్, దర్గాపూర్, ఆలంద్, అఫ్జల్‌పూర్, చిత్తాపూర్, రాయ్‌చూర్ జిల్లాలోని కొప్పాల్, కల్మాలా నియోజకవర్గాలకు తమ పార్టి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

ఇవికాక, దార్వార్, షిమోగా జిల్లాలలో మరి ఏడు నియోజకవర్గాలకు తమ పార్టి అభ్యర్థులను నిర్ణయించారు.

105 స్థానాలకు జనసంఘ పోటీ

బెంగుళూరు, ఫిబ్రవరి 7— మైసూరు అసెంబ్లీలోని 216 స్థానాలలో 105 స్థానాలకు తమ పార్టీ పోటీచేయనున్నదని జనసంఘ పార్టి మైసూరు శాఖ అధికారపూర్వకంగా ప్రకటించింది.

రాష్ట్రంలో పోటీ చేసే 18 మంది అభ్యర్థుల పేరుగల మూడవ జాబితాను నేడు ప్రకటించారు.

శ్రీ దేవరాజ్ ఉర్స్ విజ్ఞప్తి

ఎన్నికల సందర్భంగా పార్టీ టిక్కెట్టు లభించిన సభ్యులు పార్టీ నుంచి వైదొలగిరావని, అధికార అభ్యర్థుల విజయానికి తీవ్ర కృషి చేయాలని మైసూరు కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ ఉర్స్ విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెస్ పార్టి ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులైనవారు పెద్దమొత్తంలో వుండడం వల్ల అందరికి పంపిణీ పరిష్కారం సాధ్యంకాదని ఆయన అన్నారు.

సేవచేయడానికి లెక్కలేనన్ని ఒక్కటే స్థానం కాదని, ఇంకా ఎన్నో రంగాలున్నాయని ఆయన చెప్పారు.

బంగ్లా ప్రజలకు రెడ్‌క్రాస్ సహాయం

కలకత్తా, ఫిబ్రవరి 7 — బంగ్లాదేశ్ తీవ్రమైన కష్టాలపాలైన ప్రజల సహాయార్థం సహాయక వస్తువులు, వాహనాలు పంపడానికి భారత రెడ్‌క్రాస్ సంస్థ అంగీకరించింది.

మొదట 50 వాహనాలను, పాలపొడి పోషకాహారం, వస్త్రాలు, దుప్పట్లు పంపడానికి ఏర్పాట్లు చేశారు.

ఉభయ దేశాల రెడ్‌క్రాస్ ప్రతినిధుల సమావేశంలో నిన్న ఇక్కడ ఈ నిర్ణయం జరిగింది.

సైనికులకు కాల్గేట్ కంపెనీ సహాయం

బొంబాయి, ఫిబ్రవరి 1— కాలేట్ పామొలివ్ కంపెనీ, పైకులపంపిణీకొరకు ఎన్నుకున్న సంస్థలకు పైకులు సహాయార్థం 60 వేల రూపాయల విలువగల టాయిలెట్ వస్తువులను అందజేశారు. వీటిలో టూత్ పేస్టు, టాల్కమ్ పౌడర్, షేవింగ్ క్రీమ్ ట్యూబ్స్ వున్నాయి.

ఇదే కంపెనీ ఎలక్ట్రోజాంక్రిటం ప్రచారణకు దీనికి 2 లక్షల రూపాయల సరుకులను ఇచ్చివున్నది. దేశంలోని పాఠశాల, విద్యాసంస్థలకు పెక్కు విరాళాలు ఇచ్చింది.

ఉత్తర పళయం సమీపాన ఫిబ్రవరి 4 నాడు జరిగిన బస్సు ప్రమాదంలో 24 మంది గాయపడినట్లు మదురై వార్త.

రేపే విడుదల
ఈదిగువ కేంద్రములలో

విజయవాడ	-	మేనక (ఎ. సి.)
విశాఖపట్టణం	-	రామకృష్ణపిక్చర్ ప్యాలెస్
రాజమండ్రి	-	కృష్ణా పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	-	పద్మనాభ టాకీసు
గుంటూరు	-	జ్యోతి మహల్
నెల్లూరు	-	విజయ జ్యోతి టాకీసు
మచిలీపట్టణం	-	నవకళా థియేటర్
భీమవరం	-	శ్రీనివాస మహల్
తెనాలి	-	వీనస్ టాకీసు
అమలాపురం	-	కమలేశ్వర టాకీసు
గుడివాడ	-	గంగా మహల్
ఒంగోలు	-	శ్యాంప్రసాద్ టాకీసు
అనకాపల్లి	-	రమణ పిక్చర్ ప్యాలెస్

★ ★ ★

హైదరాబాద్	-	సుదర్శన్ (ఎ. సి.)
"		రీగల్
సికింద్రాబాద్	-	చిత్రా టి
వరంగల్	-	నవీన్

★ ★ ★

కర్నూలు	-	రాధాకృష్ణా టాకీసు
కడప	-	వెంకటేశ్వరపిక్చర్ ప్యాలెస్
ప్రొద్దుటూరు	-	చాంద్ టాకీసు
గుంతకల్లు	-	సీతా చిత్రాలయ
తిరుపతి	-	వెంకటేశ్వర

తదుపరి చిత్రం:

విజయనగరం - లక్ష్మీసరస్వతి టాకీసు

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd; Vijayawada-2
Editor : Narla Venkateswara Rao